


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం , 16 సెప్టెంబర్ 2025

పేజీలు 17




## కలెక్టరేట్‌లో
# కరప్టెడ్ ఉద్యోగి..!

- ఆల్ ఇన్ వన్ నేనే అంటూ ప్రచారం...
- ఏ ప్రభుత్వం వచ్చినా.. ఆ జెండా నాదే..

02

జిల్లా పరిపాలనను శాసించే కలెక్టరేట్‌లో కొన్నేళ్ల క్రితం చిరు పొరుగు సేవల ఉద్యోగిగా ఉద్యోగ ప్రస్తానాన్ని ప్రారంభించిన ఈ ఘనుడు అక్రమ మార్గాన్ని ఎంచుకున్నాడు. నెమ్మదిగా కలెక్టరేట్లోని క్రియాశీలక విభాగాల అధికారులను, అదే సందర్భంలో రాజకీయంగా పలుకుబడి ఉన్న నాయకులను మచ్చిక చేసుకుని చేస్తున్న అవినీతి గుట్టును "నేటి దినపత్రిక సూర్య" రట్టు చేస్తోంది. అసలు విషయానికొస్తే..

అనంతపురం కలెక్టరేట్, మేజర్ న్యూస్

- ఈ చిరు ఉద్యోగి ఎంత తోపో తెలిస్తే అవాక్కు అవ్వాల్సిందే..
- విలువైన భూములను కొట్టేయడంలో దిట్ట...
- నూతన కలెక్టర్ దృష్టి సారించకపోతే అభాసుపాలు కాక తప్పదు..!?

### ఈ చిరు ఉద్యోగి ఎంత తోపో తెలిస్తే అవాక్కు అవ్వాల్సిందే..!!

పొరుగు సేవల ద్వారా కలెక్టరేట్ లోకి అడుగు పెట్టిన ఈ చిరు ఉద్యోగి ఎంత తోపో తెలిస్తే అవాక్కు అవ్వాల్సిందే. గత వైసిపి ప్రభుత్వాహాయంలో 44 జాతీయ రహదారి వద్ద రూ. 10 కోట్లు విలువ చేసే భూమిని ఏ విధంగా కాజేశాడు. అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పి ఏ విధంగా మోసాలకు పాల్పడుతున్నాడు.. ఒక వికలాంగుడిని మోసం చేసి 20 లక్షలు ఎలా కాజేశాడు.. ఇలా అనేక అంశాలకు సంబంధించిన ఆధారాలతో ఈ నిల్ గుట్టును వరుస కథనాలుగా నేటి దినపత్రిక సూర్య పాఠకుల ముందుకు తీసుకురాబోతోంది.



## జేఎన్టీయూలో ఘనంగా
# ఇంజనీర్స్ డే

**మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి నివాళులర్పించిన వీసీ ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య**

### విద్యార్థులలో అవగాహన పెంపొందించేందుకు ఓపెన్ డే నిర్వహణ

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఇంజినీర్స్ డే, ఓపెన్ డే ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, గౌరవ అతిథి గా రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య హాజరై కళాశాల ఆవరణంలో ఉన్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఉపకులపతి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని మనం సెప్టెంబర్ 15 వ తేదిన ఇంజనీర్స్ డే ను జరుపుకుంటామని తెలిపారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజినీర్ గా ప్రపంచఖ్యాతిని గడించారని ఆయన మన యావత్తు భారతదేశమే గర్వించ దగ్గ ఇంజినీర్ గా ఖ్యాతి గడించారని తెలిపారు.

మిగతా 3లో



- గత ప్రభుత్వంలో ఎన్నో అరాచకాలు
- ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై వలపు వల
- కొన్నేళ్లుగా ఆ శాఖలోని తిష్ట
- ఆయన నిర్వాకంతో భ్రష్టు పట్టిన శ్రీ సత్య సాయి జిల్లా శిశు సంక్షేమ శాఖ

## ఆ ఉద్యోగి
# బరి తెగింపు


### ఆరు పదుల వయస్సులోనూ అదేమి పాడుబుద్ధి

- గతాన్ని ప్రశ్నించినందుకు ఓ మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ సాక్షిగా....
- పాత్రికేయ యూనియన్ నాయకుని పై దురుసు ప్రవర్తన
- ఆ ఉద్యోగి తీరుపై మంత్రి కార్యాలయం ఇన్చార్జి తీవ్ర అసహనం

02

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్

ఆ శాఖలో ఆ ఉద్యోగి అంటే అందరికీ హడల్.... మహిళా ఉద్యోగులే కాదు గ్రూప్ వన్ మహిళ అధికారు లైనా ఆయన చేతిలో ఎక్కడ చిక్కుతామోనని దినదిన గండంగా విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి.... అందుకు కారణం ఆరుపదలు వయస్సు సమీపిస్తున్నా ఆ ఉద్యోగి వక్రబుద్ధులు పోలేదు. అదేమి పాడుబుద్దో... ఆయన కన్ను పడిందంటే తనదిగా చేసుకోవాలని విపరీతమైన ఆరాటం. వారిని లొంగదీసుకోవడానికి ఎంతకైనా బరితెగిస్తాడని ఆరోపణలు ఆ శాఖ వర్గాలే పేర్కొంటుండడం చూస్తుంటే ఆ శాఖకే మాయని మచ్చగా నిలుస్తున్నారనడంలోఎటువంటి అతిశయోక్తి లేదు.



## అనంతలో ఉవ్వెత్తున
## సేవ్ ఆర్డీటి
# ఉద్యమం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లాలో సేవ్ ఆర్డీటి ఉద్యమం ఉవ్వేతున ఎగిసిపడుతోంది. కొన్ని నెలలుగా అధికారులు, ప్రజాప్రతినిధులకు వినపతిత్రాలు అందచేయడటంతో కొనసాగిన నిరసనతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్పందన లేకపోవడంతో...

మిగతా 4లో

- ఎస్సీ,ఎస్టీ అఖిలపక్ష కమిటి కలెక్టరేట్ వద్ద పొలికేక పిలుపుకు ఉప్పొంగి కెరటంలా తరలివచ్చిన ప్రజలు
- పదివేల మందికి పైగా గ్రామీణ మహిళలు, వృద్దులు, యువత, దివ్యాంగులతో నగరంలో భారీ ప్రదర్శన
- జిల్లా కలెక్టరేట్ ఎదుట ప్రధాన రహదారిపై బైఠాయింపు..కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నం
- ఆర్డీటికి ఎస్ఎఫ్‌సీ ఆర్‌ఏ రెన్యువల్ చేయకపోతే.. జరగబోయే పరిణామాలకు ప్రభుత్వాలదే బాధ్యత
- ఆర్డీటి లబ్దిదారులు.. అఖిల పక్ష నాయకుల హెచ్చరిక

## గ్రామాల్లో మద్యం గొలుసు
# దుకాణాలను అరికట్టాలి

### పట్టణంలో మద్యం దుకాణాలు సమయపాలన పాటించాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు వెలిశాయని, గ్రామాల్లో మంచినీరు దొరకడం కష్టమేమో కానీ మద్యం మాత్రం ప్రతిచోట ఏరులై పారుతోందని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి వాపోయారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్ద సిపిఎం ఏపీ రైతు, కౌలు రైతు సంఘం నాయకులు మద్యం గొలుసు దుకాణాలను తక్షణమే ఎత్తివేయాలని ఆందోళన చేపట్టారు. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులకు అనుమతులు ఎలా ఇస్తారని ఎక్సైజ్ ఎస్సై కె. పోతులయ్యను నిలదీశారు. ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి వరకు మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ, గ్రామాల్లో పేదలు, రైతులు, వ్యవసాయ కూలీల నుంచి నిర్వాహకులు జలగల్లా రక్తం పీల్చుకు తింటున్నారని మండిపడ్డారు. ప్రతిచోట మద్యం అందుబాటులో ఉండడంతో కుటుంబాల్లో భార్య భర్తల మధ్య, అన్నదమ్ముల మధ్య, చిన్న పెద్ద తేడా లేకుండా గొడవలు పుట్టుకొస్తున్నాయ గుర్తు చేశారు. గ్రామాల్లో దేవాలయాలు, ప్రభుత్వ బడుల సమీప ప్రాంతంలో ఇష్టారాజ్యంగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని, విమర్శించారు. ప్రభుత్వం రైతులకు సరిపడ యూరియా సరపరా చేయడం చేతకాదు కానీ, ఊరూరా మద్యం గొలుసు దుకాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారని ఎక్సైజ్ ఎస్సై కె. పోతులయ్య తో వాగ్వాదానికి దిగారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలను తక్షణమే తొలగించే చర్యలు తీసుకోవాలని సిపిఎం రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి మురళి, వీరాంజనేయులు, సిద్ధప్ప, రామాంజనేయులు నాయక్, కౌలు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సురేష్, కార్యదర్శి పెద్ద ముష్టూరు వెంకటేశులు, సుంకన్న, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఉద్యోగి బరితెగింపు

▸▸ మొదటి పేజీ తరువాయి

అంతెందుకు ఆ ఉద్యోగి పెనుగొండలో పనిచేస్తున్నప్పుడు ఆ కొంటె కృష్ణుని లీలలు తెలుసుకున్న ఓ పాత్రికేయ యూనియన్ నాయకుడు ఇటీవల ప్రశ్నించినందుకు ఆయనపై పగబట్టి చిందులు తొక్కారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రధాన సామాజిక వర్గానికి చెందిన ఈ ఉద్యోగి ఆ శాఖలో కొన్నేళ్లుగా తిష్ట వేశారు. బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన మహిళలపై చిన్న చూపు చూడడమే కాకుండా వారిపై నిత్యం వేధింపులకు గురిచేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుంటారన్న ఆరోపణలు సర్వత్ర వెలువెత్తుతున్నాయి. ఆయన మొత్తం వ్యవస్థనే తన గుప్పెట్లో పెట్టుకుని గడగడలాడిస్తున్న ఆ శాఖ... ఏదో కాదు సత్య సాయి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ. ప్రస్తుతం ఈశాఖ ఉమ్మడి అనంత జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆయన పాడు బుద్ధి వల్ల తీవ్ర చర్చనీయాంసంగా మారుతోంది.




**ఔట్సోర్సింగ్ ఉద్యోగినులపై పాడు బుద్ధి...**

అనంత జిల్లా విభజనకు ముందు తర్వాత కూడా ఆ ఉద్యోగి చేస్తున్న పాడుబుద్దులు పలువురిని కలవరపరిచేలా చేస్తోంది. ఆ శాఖ ని శాసిస్తుండడంతో అతను ఏమనుకుంటే అదే జరగాలి.... ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు అతను చెప్పిన వాళ్లకే దక్కుతాయి... గతంలో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని ఓ యువతికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం కల్పించినట్లు తెలుస్తోంది. అందుకుగాను ఆ యువతి 3 లక్షల రూపాయలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ఆ యువతి ఉద్యోగం లో చేరిన తర్వాత పూర్తిస్థాయిలో మొత్తాన్ని ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నట్లు తోటి ఉద్యోగుల ద్వారా తెలిసింది. ఆ యువతి నిస్సహాయతను తెలుసుకున్న ఆ ఉద్యోగి సాక్షాత్తు కార్యాలయంలోనే బలాత్కారం చేశాడన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

**మంత్రి కార్యాలయం ఇన్చార్జి సాక్షిగా మీడియాపై దురుసు..**

జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగి చేస్తున్న భయంకరమైన ఆగడాలు అన్ని ఇన్ని కావు..... తమ సొంత శాఖనే కాదు... సాక్షాత్తు పాత్రికేయులపై దురుసుగా ప్రవర్తించడం ఆయనకే చెల్లుతుంది. గతంలో ఈ ఉద్యోగి చేసిన అవినీతి అక్రమాలు పాడు బుద్ధులపై పాత్రికేయ యూనియన్ నాయకుడు ప్రశ్నించినందుకు అతనిపై చిందులుతొక్కారు. జిల్లాలో ప్రముఖ మంత్రిగా ఉన్న వారి కార్యాలయ ఇన్చార్జి సమక్షంలోనే ప్రముఖ పాత్రికేయులపై దురుసుగా ప్రవర్తించడం తీవ్ర చర్చనీయాంశం అయింది.

# కలెక్టరేట్‌లో కరప్టెడ్ ఉద్యోగి..!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈయన కార్యాలయంలో ఉద్యోగం వెలగబట్టేది చాలా తక్కువ. బయట కార్యక్రమాల్లో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులతో చలామణి అవుతూ పెద్ద పెద్ద నాయకులతో ఫోటోలు తీసుకుంటూ ఆ ఫోటోలని పెట్టుబడిగా మార్చుకొని ఉద్యోగాల ఇప్పిస్తానని నిరుద్యోగులతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని తెలుస్తోంది. గతంలో ఒక ఎమ్మెల్యే నేను ఏం చెప్తే అది చేస్తాడంటూ మండల స్థాయి లీడర్లతోనూ, మండల స్థాయి అధికారులతోనూ సన్నిహితంగా మెలుగుతూ భారీగా సంపాదించినట్లు తన అనుకున్న డబ్బులు ఇచ్చిన వారికి క్షణాల్లో ఆన్లైన్లో భూములను ఎక్కించడం లోనూ ఆరితేరిపోయాడు.

**ఆల్ ఇన్ వన్... :** రెవెన్యూ శాఖలో ఏమైనా చేయగలనని.. ప్రచారం చేసుకునే ఈ పొరుగు సేవల ఉద్యోగి నిజంగానే అ-ల్ ఇన్ వన్. ఏకంగా తహసిల్దార్ నేమ్ బోర్డు కార్లో పెట్టుకుని ఇష్టరీతిన అవినీతి చేసినట్టు బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఆన్లైన్‌లో పేర్లు మార్చడం, మ్యూటేషన్లు ఎన్వోసీలు, వీఆర్వో, ఆర్ ఐ, తహసిల్దార్ పేర్లతో దొంగ సీలు వేసి చాలా రికార్డులు మార్చినట్టు కలెక్టరేట్ వర్గాలే కోడై కోస్తున్నాయి. ధర్మవరంలో గతంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల ప్లాట్లు పొందిన వారితో ఆ పట్టాలు తీసుకొని వారికి బదులుగా రామగిరి మండలంలో భూమి పట్టా చేపిస్తానని, తహసిల్దార్ నేను ఏది చెప్తే అది చేస్తాడని మూడు నాలుగు ప్లాట్లు వారితో తీసుకుని వారికి ఆన్లైన్లో భూమి ఎక్కించినట్లు టాక్. అలా పొందిన ప్లాట్లలో గతంలో ధర్మవరం హౌసింగ్ ఏఈ గా పనిచేసిన ఆయనతో అప్పనంగా బిల్లులు చేయించుకుని, కృతజ్ఞతగా వాళ్ళ అన్న పేరుతో 5 ఎకరాలు భూమి గంతిమరి గ్రామ పొలంలో ఎక్కించాడు. అంతేకాకుండా 521/4, తమ ప్రియురాలు, తమ్ముడి పేరుతో కూడా 521/1,521/3,521/5నంబర్ల తో భూమిని ఎక్కించాడు షేక్ షామీర్ అనే వ్యక్తి అనంతపురం చెందినవాడు. 517/1,166/3,298/3B 5 30 భూమిని అనునాయుల పేరిట, తన పేరుతో కూడా చాలా విలువైన భూములను రాయించుకున్నారు.

## రాష్ట్రస్థాయి ఈత పోటీలకు
## కమ్మూరు విద్యార్థి నందకిషోర్ ఎన్నిక



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం కమ్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నందకిషోర్ రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిశంకర్ పిడి హిమబిందు గ్రామ ప్రజలు నంద కిషోర్‌ను అభినందించారు. హెడ్మాస్టర్ రవిశంకర్ మాట్లాడుతూ.. జిల్లాస్థాయి ఎస్‌జిఫ్ఐ ఈత పోటీలలో అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ స్కూల్ ఎస్కే యూనివర్సిటీ దగ్గర నిర్వహించగా అందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమ్మూరు విద్యార్థి నంద కిషోర్ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి ఈతల పోటీలకు ఎంపికైనందుకు గర్వంగా ఉంది అని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో
## భారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గోజు-ర్యూ కరాటే-డో మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 12వ నేషనల్ ఛాంపియన్‌షిప్ సెప్టెంబర్ 14, 2025న కర్నూలు కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ పోటీల్లో అండర్-10, అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో భారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారని, మొత్తం 26మంది విద్యార్థులు పాల్గొని 3 స్వర్ణ పతకాలు, 5 రజత పతకాలు (వెండి), 16 కాంస్య పతకాలను సాధించారని కొనకొండ్ల భారత్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వి మంజుల వెంకటేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ విజయాలతో పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని, విద్యార్థుల విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న భారత్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన శిక్షకులు రవితేజ మాస్టర్, సాయికుమార్ నాయక్ కి పాఠశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో
## మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల నందు సెప్టెంబర్ 15న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ వి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు సుమా, విశ్రాంత ఉపాధ్యాయులు పర్వతన్న మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితచరిత్రను, తన మేధాశక్తితో నిర్మించినటువంటి ఆనకట్టలను మరియు ఆయన జీవితంలోని ప్రధాన ఘట్టాలను గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేయడం జరిగింది. అలాగే మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితచరిత్రను నాటికల రూపంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించారు. అలాగే ఆయన గురించి ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ సీనియర్ నేత
## దివంగత నరసప్పకు ఘన నివాళులు



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలంలోని వైసీపీ సీనియర్ నాయకులు దివంగత సిహెచ్ నరసప్ప 5వ వర్ధంతిని మండల కేంద్రంలోని ఆయన స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతు సీహెచ్ నరసప్ప వైసీపీ పార్టీకి చేసిన సేవలను మరువలేమని ఆయన గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీదేవమ్మ, తనయుడు భీమేష్, వైస్ ఎంపిపీ ఎనుముల సోముశేఖర్, జయరాములు, రామస్వామి, మల్లికార్జున, గోపీ, రాజు, క్రాంతి, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ చౌదరిని కలిసిన, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్..



కూడేరు మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏపీఐఐసీ డైరెక్టర్ గా నియమితులైన చల్లా లక్ష్మి ప్రసాద్ఆయిల్ బాబు తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిని సోమవారం ఆయన స్వగృహంనందుమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
### : డాక్టర్ రాజేష్ కుమార్
### పరిసరాల ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి - తిరుపలయ్య



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాధుల వల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరిసరాల ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య పేర్కొన్నారు. జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఎన్ వి బి డి సి పి కళ్యాణదుర్గం యూనిట్ లో పని చేస్తున్న హెల్త్ అసిస్టెంట్లు అందరికీ నెలవారి సమీక్ష సమావేశం జరిగింది. మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గత రెండు నెలల కాలంలో గ్రామాల్లో నమోదైన జ్వరం కేసులు, లార్వాల తొలగింపు అంశాలపై సచివాలయాల వారిగా ఆరా తీయడం జరిగింది. ప్రోగ్రాం అధికారి రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క హెల్త్ అసిస్టెంట్ వారి కేటాయించిన గ్రామాల్లో సీజనల్ వ్యాధులు అయిన మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య మాట్లాడుతూ ప్రతి హెల్త్ అసిస్టెంట్ జ్వరం వచ్చిన వారికి నెలకు 40 చొప్పున రక్త పూతలు తీసి ఎమ్ యఫ్ రికార్డులో తప్పకుండా నమోదు చేసి పి హెచ్ సి కి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబదూరు కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం, ముద్దినాయనపల్లి బెలుగుప్ప శ్రీరంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెల్త్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ఘనంగా

# ఇంజనీర్స్ డే



▸▸ మొదటి పేజీ తరువాయి

సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ కే పితామహు డని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడు తూ.. ప్రపంచంలో అత్యధికంగా ఇంజినీర్లను తయారు చేస్తున్న దేశాలలో ఇండియా ఒకటని తెలిపారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ఇంజినీర్లంతా దేశాబివృద్ధిలో రాణించాలని పిలుపునిచ్చారు. ఏ దేశమైన ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలంటే ఇంజినీర్ల పాత్ర కీలకంగా మారిందని తెలిపారు. యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లో ఉన్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి ఉపకులపతి హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య తో పాటు యూనివర్సిటీ, కళాశాల ఉన్నతాధికారులు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ మరియు కళాశాల లో ఉన్న అన్ని విభాగాలకు సంబంధించి అధునాతన ప్రయోగ శాలలు, ఇంజినీరింగ్ లో వస్తున్నా విప్లవాత్మక మైన మార్పులు, రీసర్చ్ యాక్టివిటీస్ గురించి స్కూల్ విద్యార్థులకు ప్రతి విభాగంలో విపులంగా వివరించారు. ఇందులో భాగంగా సుమారు 16 పాటశాలల నుండి 1635 మంది విద్యా ర్థులు అన్ని ప్రాయోగ శాలలను సందర్శించి నేటి తరం అలవరుచుకోవలసిన సైన్సు, టెక్నాలజీ ని అందిపుచ్చుకున్నారు. యూనివర్సటీ, కళాశాల యాజమాన్యం పిల్లలకు మోడల్, పోస్టర్ ప్రజెంటేషన్ ను ప్రిత్సహించి వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీశారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్, వసుంధర మెకానికల్ హెచ్ ఓ డి డాక్టర్ కళ్యాణి రాధ, విద్యార్థుల యొక్క ప్రయోగశాలలను తెలుసుకొని వారికి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. కార్యక్రామానికి సంధానకర్త గా డాక్టర్ బి. ఓం ప్రకాష్ వ్యవహరించారు. ఇందులో పాల్గొన్న ప్రీతి విద్యార్థికి కళాశాల యాజమాన్యం అల్పాహారం ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య జి. ప్రశాంతి, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య బి. దుర్గా ప్రసాద్, ఆచార్య సురేష్ బాబు, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య ఎ.పి. శివకుమార్, డాక్టర్ ఓం ప్రకాష్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఆచార్య భువన విజయ, ఆచార్య అరుణ కాంతి, ఆచార్య భవాని, ఆచార్య భారతి, డా డాక్టర్ కళ్యాణ్ కుమార్, డాక్టర్ దిలీప్ కుమార్, ఆచార్య చ్నద్రమోహన్ రెడ్డి, డాక్టర్ ఎం. రామ శేఖర్ రెడ్డి, డాక్టర్ కళ్యాణి రాధా, డాక్టర్ అజిత, డాక్టర్ శారద, డాక్టర్ మమత, శ్యాం బాబు, మాజీ ఆచార్య వి. శంకర, డి ఆర్ లు, ఏ ఆర్ లు, భోధన, భోధనేతర సిబ్బంది అవుట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్ దొంగల ముఠా అరెస్ట్

**- రూ.7.5లక్షల నగదు- కారు స్వాధీనం**

**- వివిధ రాష్ట్రాల్లో చోరి - నగదు చోరి కేసును ఛేదించిన పోలీసులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో పథకం ప్రకారం బ్యాంకుల వద్ద కాపు కాచి బ్యాంకులో నగదు డ్రా చేసిన వారిని లక్ష్యంగా చేసుకుని నగదు చోరికి పాల్పడుతున్న మధ్యప్రదేశు చెందిన ఆరుగురు దొంగల ముఠాను గోరంట్ల పట్టణంలో బ్యాంకు వద్ద నగదు చోరి చేసిన కేసులో గోరంట్ల పోలీసులు చాక చక్యంగా అరెస్టు చేశారు. వీరిని నుంచి రూ.7,50,000ల నగదుతో పాటు ఎంపి 09 జట్ఎక్స్ 1218 నెంబరు గల మారుతి షిఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి పెనుకొండ డిఎస్పీ యు. నరశింగప్ప సోమవారం మధ్యాహ్నం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ నరశింగప్ప వెల్లడించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 3న మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన భుజంగరావు దంపతులు స్థానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రూ.3.80 లక్షల నగదు డ్రా చేసుకుని తన ద్విచక్ర వాహనం సైడ్ బ్యాగ్లో పెటుకున్నారు. బ్యాంకు సమీపంలోని ట్రెండ్స్ షాపింగ్ మాల్ ఎదురుగా ఉన్న పి.ఎస్ కలెక్షన్ బట్టల దుకాణం ఎదుట తన ద్విచక్ర వాహనం నిలిపి కొనుగోలు కోసం దంపతులు లోనికి వెళ్లారు. అప్పటికే వీరిని వెంబడిస్తున్న ముఠాలోని ఇరువురు మహిళా నిందితులు వెంటనే ద్విచక్ర వాహనం వద్దకు చేరుకుని వాహనం సైడ్ బ్యాగోలో ఉంచిన నగదు కవరు తీసుకుని వచ్చిన కారులో పరారయ్యారు. కాగా గోరంట్ల ఇన్స్ పెక్టర్ బి. శేఖర్ బృందం చాక చక్యంగా మండలంలోని 44వ నెంబర్ జాతీయ రహదారి పాలసముద్రం క్రాస్లోని కె. హెూటల్ వద్ద అనుమానస్పదంగా ఉన్న బృందాన్ని అదుపులోకి తీసుకోగా వీరి వద్ద రూ.7.50లక్షల నగదు పట్టుబడింది. అనంతరం విచారించగా గోరంట్లలో ద్విచక్ర వాహనం బ్యాగులోని నగదు చోరి విషయం అంగీకరించారు. వీరు వచ్చిన కారు ఎంపి 09 జట్ఎక్స్ 1218నెంబరు షిఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా మరింత లోతుగా విచారించగా, వీరు స్వాధీనం చేసుకున్న కారుతో పాటు ఎంపి 09 జడ్పి 2169 నెంబరు మరొక కారులో తిరుగుతూ బ్యాంకుల వద్ద నగదు డ్రా చేసుకుని వెళుతున్న వారు లక్ష్యంగా చోరిలకు పాల్పడుతుంటారు. ఇందులో భాగంగా కడప జిల్లాలో మూడు, నంద్యాల జిల్లాలో ఒకటి, తెలంగాణ రాష్ట్రంలో మూడు, కర్ణాటకలో ఒకటి, ఒడిషాలో ఒక దొంగతనం చేశారు. ఈ 10దొంగతనాల్లో మొత్తం రూ.12,59, 000ల నగదు చోరి చేశారు. ఇందులో వీరి నుంచి రూ.7.50లక్షల నగదు, కారు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో మధ్యప్రదేశ్లోని రాజ్ ఘర్ జిల్లా పచోర్ తాలుక, కడియా సాన్సి మానికి చెందిన దీప్ మాల బాయి(43), ఫరిత సిపోడియా (21), ప్రదీప్ సిపోడియా(38), మమత(27), ఇదే జిల్లా గుల్ ఖేడ్ గ్రామానికి చెందిన రేఖా బాయి(59), ఇదే జిల్లా హూల్ ఖేడి గ్రామానికి చెందిన మాల బాయి(40)లను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరి చారు. ఈ సందర్భంగా డిఎస్పి నరశింగప్ప తక్కువ రోజుల్లోనే అంతరాష్ట్ర ముఠా బృందాన్ని అరెస్టు చేయడంలో కృషి చేసిన ఇన్స్ పెక్టర్ శేఖర్, ఎస్ఐ రామచంద్రయ్య, సిబ్బంది వెంకటేశ్, వేణుగోపాల్ రెడ్డిలను అభినందించారు.

## స్మార్ట్ రేషన్ కార్డు లొచ్చేశాయ్...

### మండల కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డు విడుదల చేసిన మండల టిడిపి నాయకులు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** పోస్ట్ కార్డ్ సైజులో ఉన్న పాత రేషన్ కార్డులకు బదులుగా టిడిపి కూటమి ప్రభుత్వం కొత్తగా ఐడి కార్డు రూపంలో స్మార్ట్ రేషన్ కార్డులను విడుదల చేసింది. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల టిడిపి నాయకులు కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, పడమటి యాలేరు వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కృష్ణమోహన్ చౌదరి, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి, మాజీ టిడిపి కన్వీనర్లు పిల్లల వేణుగోపాల్, సూర్యనారాయణ, మండల టిడిపి అనుబంధ సంఘ నాయకులు కందుల ఓబులపతి, వెంకటనారాయణ, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ మంగలి ఆనంద్, హై స్కూల్ చైర్మన్ బొమ్మయ్య, సూర్యనారాయణ చారి, గుజ్జుల రవి, రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వజ్రకరూరు తహసిల్దార్ నరేష్, జనసేన పార్టీ మండల కన్వీనర్ అచ్చనాల కేశవ్ తెలిపారు. సోమవారం తహసిల్దార్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టారు. ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వచ్చి పంపిణీ చేస్తారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జన సేన పార్టీ మండల కన్వీనర్ అచ్చనాల కేశవ్ మాట్లాడుతూ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దుకాణాల ద్వారా నిత్యావసరాలను అందజేయాలన్న గొప్ప ఆశయంతో స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తెచ్చినట్లు గుర్తు చేశారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటి వద్దకు వెళ్లి స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మండల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్ టెక్నికల్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా అనంతపురం వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ని అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీపీఎస్సీ మెంబర్ ప్రొఫెసర్ సి. శశిధర్ ని అసోసియేషన్ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పురుషోత్తం మురళీకృష్ణ, ఈసీ మెంబర్ విశ్వనాథ్ ,క్రడై చైర్మన్ బి. తిరుపాలు, క్రడై స్టేట్ ఈసీ మెంబర్ వై. చంద్రశేఖర్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ వేడుకలో ఇంజనీరింగ్ రంగానికి విశ్వేశ్వరయ్య గారి చేసిన సేవలను గుర్తు చేస్తూ, యువ ఇంజనీర్లు వారి బాటలో నడవాలని పిలుపునిచ్చారు.

## శైలన్న ఆరోగ్యం కుదుటపడాలని...

**- అభిమానం దేవుని చుట్టూ ప్రదక్షిణ! - బాటలో సుంకులమ్మకు ప్రత్యేక పూజలు..**



**శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్:** దళిత బడుగు బలహీన బహుజ నుల గుండె చప్పుడు, శింగనమల నియోజకవర్గం వైయస్సార్ పార్టీ సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ విష జ్వరాలతో బాధపడుతూ హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం విధితమే. ఆయన ఆరోగ్యం తక్షణం కుదుట పడాలి కోరుకుంటూ కొంతమంది అభిమానులు గుత్తి బాట పట్టి సుంకలమ్మకి ప్రత్యేక పూజా కార్యక్రమలు నిర్వహించారు. తదనంతరం మేజర్ న్యూస్ తో చరవాణి ద్వారా మాట్లాడుతూ మాకు దైవ సమానులైన డాక్టర్ సాకే శైలజానాథ్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నా మన్నారు. అలాంటి ప్రజా సేవ చేసే నాయకుడు పది కాలాలపాటు జీవించి ఉండాలని , ఆయన కోసం తాము ఏమి చేయడానికైనా సిద్ధమని వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉట్టి కాటమయ్య, అమర్నాథ్రెడ్డి, రఘునందన్, రాజారెడ్డి, పెద్దన్న, రాచమల్లు నాగరాజు, సత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డు పంపిణీ కూడేరు మండల అధికారులు



**కూడేరు మేజర్ న్యూస్:** కూ డేరు మండలంలోని సచివాలయం కేంద్రం వద్ద సోమవారం మండల అధికారులు క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామ సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దకే వచ్చి కార్డులు పంపిణీ చేస్తారు అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కుళ్ళాయప్ప .డిప్యూటీ తహసీల్దార్ ఉదయ్ భాస్కర్..సీస్ డీటీ శాంతికుమారి. టీడీపీ మండల కన్వీనర్ మురళి.మండల నాయకులు జయప్రకాష్ గౌడ్. విజయ్ భాస్కర్. బాట వెంకటేష్. పుట్టా నరేష్. జయరాం నాయుడు. బొమ్మయ్య.సర్పంచ్ లు రాజు. లలితమ్మ. యం యం హళ్లి రాజు. అంకె ఎర్రిస్వామి. సిబ్బంది. ఎంపీడీఓ సిబ్బంది.మండలం లోని అన్ని గ్రామల స్టార్ డీలర్లు. సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లు పోషక విలువలు కిట్లు అందజేసిన సర్పంచ్ వనిత మల్లికార్జున



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండలంలోని కోనాపురం గ్రామంలో ఆరోగ్యంగా దృఢంగా ఉండడం కోసం ప్రభుత్వం సమకూర్చిన సరుకులను సామూహిక శ్రీమంతములు గర్భవతులు, బాలింతలకు సర్పంచ్ వనిత మల్లికార్జున చేతుల మీద అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు పోషక విలువలు గూర్చి, వాటి ప్రాముఖ్యత గూర్చి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆధార్ ప్రాముఖ్యత గురించి తెలియచేయడం జరిగినది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కాసింబి, మహిళా పోలీస్ శ్రీదేవి, అంగన్వాడి సిబ్బంది అంజనమ్మ, గుణమ్మ, పిల్లలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఘర్‌తో ప్రతి ఇంటికీ ఆర్థిక స్వావలంబన : ఎమ్మెల్యే



గుత్తి, మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకంతో ప్రతి ఇంటా స్వావలంబన వెలుగులు నిండాలని పథకాన్ని సద్వినియోగం చేసుకుని భావితరాలకు అరోగ్యకర పర్యావరణాన్ని వారసత్వ సంపదగా అందిద్దామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. సోమవారం అనంతపురం రోడ్డు నందు సీతార ఫంక్షన్ హాల్ లో విద్యుత్ శాఖ ఆధికారులు ఆధ్వర్యంలో గ్రామీణా పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం టిడిపి జిల్లా అద్యక్షుడు వేంకటశివుడు యాదవ్ హాజరై మాట్లాడుతూ ఈ పథకం క్రింద రూ.2లక్షలు విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానల్ ను రూ.78వేలు రాయితీతో ఇంటి పైకప్పు ఏర్పాటు చేసుకొవచ్చు, అదేవిధంగా రూ.20వేలు లబ్ధిదారుల వాట పోను మిగిలిన మొత్తాన్ని తక్కవ వడ్డితో బ్యాంకు రుణాం పోందవచ్చన్నారు. నాలుగైదేళ్లలోనే పెట్టిన పెట్టుబడి తిరిగి పోందవచ్చన్నారు. అవసరాలకు సరిపోయాక మిగిలిన సౌర విద్యుత్ ను గ్రిడ్ ఇవ్వడం ద్వారా యూనిట్ కు రూ.2.09ల ఆదాయం పోందవచ్చునని తెలిపారు. ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకేళ్లాల్సిన బాధ్యత యానిమేటర్లు, అర్పీలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పుణ్యవతి, కమీషనర్ జబ్బర్ మీయా, యంపిడిఓ ప్రభాకర్, ఏఈ మదుసూధన్, ఏపియం అరుణ, పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, మార్కెట్ యార్డు చైర్మన్ సూర్య ప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, నూర్బాష, అసోసియన్ రాష్ట్ర డైరెక్టర్ బర్ధివలి, డిప్యూటి తహాశీల్దార్ సూర్యనారాయణ, ఆర్ఐ హనుమన్ ప్రసాద్, వీఆర్వో సురేంద్ర తో పాటు నాయకులు, కార్యకర్తలు, అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు రెండు బ్యాగుల యూరియా

### మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య



విడపనకల్, మేజర్ న్యూస్ : మండలంలో వరి, మొక్కజొన్న తదితర పంటలు సాగు చేసిన ప్రతి రైతుకు రెండు బ్యాగుల యూరియా పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. మండలంలోని పాల్తూరు రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఏవో హెచ్. పెన్నయ్య సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలోని పాల్తూరుకు 12 టన్నులు, కరకముక్కలకు 12 టన్నులు, కొత్తకోటకు 6 టన్నులు, పొలికి రైతు సేవా కేంద్రానికి 6 టన్నుల యూరియా సరఫరా చేసినట్లు తెలిపారు. ప్రతి రైతుకు రెండు బ్యాగుల యూరియాను పంపిణీ చేసినట్లు చెప్పారు. అవసరమున్న రైతులు మాత్రమే యూరియా తీసుకొని వ్యవసాయ శాఖకు సహకరించాలని ఏవో గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, స్థానిక తెదేపా నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తికి బీమా అత్యవసరం

### సిఎల్ఎఫ్ మోహన్



కుందుర్పి, మేజర్ న్యూస్ : ప్రతి వ్యక్తికి జీవిత బీమా అత్యవసరమని జీవిత భీమా అధికారి మోహన్ తెలిపారు మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం గ్రామ ప్రజలకు ఆర్థిక అక్షరాస్తిపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన క%శీ%బదూర్ సిఎఫ్ఎల్ మోహన్ ,రాంబాబు లు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో ప్రతి వ్యక్తికి బీమా చాలా అత్యవసరమని ప్రజలందరూ తప్పకుండా ప్రధానమంత్రి సురక్ష, ప్రధాన మంత్రి జీవనజ్యోతి, అటల్ పెన్షన్, సుకన్య సమృది యోజన వంటి స్కీం లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి కౌన్సిలర్ మోహన్, కనగానపల్లి కౌన్సిలర్ ముత్యలన్న మరియు ఆపిలేపల్లి బ్యాంకు మిత్ర ప్రకాష్ ప్రజలు పాల్గొన్నారు.





# రాయదుర్గం గ్రామీణ సీఐ భేష్!!

## రాయదుర్గం నియోజకవర్గ రూరల్ పరిధిలో పలు కేసులపై చాకచక్య పురోగతి

## అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా

**బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రజలతో మమేకమై, ఫ్రెండ్లీ పోలీస్ నిర్వహిస్తున్న సీఐ వెంకటరమణతో మేజర్ న్యూస్..**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో శాంతి భద్రతల విషయంలో అత్యంత సున్నితమైన ప్రాంతంగా రాయదుర్గం నియోజకవర్గం కు నానుడింది... రాయదుర్గం నియోజకవర్గ గ్రామీణ సర్కిల్ పరిధిలో సీఐ కే. వెంకటరమణ సేవలు బేష్ అని పలువురు ప్రజలు అబ్బురపోతున్నారు... రాయదుర్గం గ్రామీణ సీఐ గా బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి ఎన్నో సవాళ్లను , ఎదుర్కొని నియోజవర్గంపై తనకంటూ చెరగని ముద్ర వేసుకున్న సీఐ వెంకటరమణ పై మేజర్ న్యూస్ ఫోకస్ చేసింది... పలు విషయాలపై ఆయన మేజర్ మేజర్ న్యూస్ తో మాట్లాడారు.సీఐ వెంకటరమణ దాదాపు సంవత్సరం కాలం అవుతున్నప్పటికీ ఆయన సేవలను పోలీసు ఉన్నతాధికారులు గుర్తించారు.. ఈ నేపథ్యంలో ఆయన చాటి తీసుకునే సంవత్సరం గడుస్తున్న సందర్భంలో పలు విషయాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు.. చార్జ్ తీసుకున్న కొన్ని రోజులకే కనేకల్ మండలం హనకానహల్ గ్రామంలో శ్రీరాముని రథోత్సవం పై అపరిచిత దుండగులు ను చాకచక్యంగా తన బృందంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిందితులను పట్టుకున్నారు.. ఆ తర్వాత కొన్ని నెలలకే అంతేకాకుండా కణేకల్ మండలంలోని సొల్లాపురం గ్రామంలో లక్ష్మన్న చౌదరి అనేవ్యక్తి ఇంట్లో ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించి న డబ్బును దొంగలించిన కేసును ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులు పట్టుకుని వారి నుంచి రికవరీ అమౌంట్ను ఇప్పించిన ఘటన తేట తెల్లమయింది... ఈ నేపథ్యంలోనే అదే మండలానికి సంబంధించిన బంగారు అపహరించిన మహిళలు రికవరీ చేసి జిల్లా ఎస్పీ జగదీష్ దగ్గర ప్రశంస పత్రం అందుకున్నారు.. బొమ్మనహల్, డి. హీరేహాళ్, గుమ్మగట్ట,మండలంలోని పలు కేసులపై నిరంతరం నిఘువుంచి పలు కేసులను ప్రజలను చాకచక్యంగా వివరించడంతోపాటు , ప్రజలను అప్రమత్తత చేస్తున్న సందర్భం ఆయనకు ఆయనే భేష్ అంటూ ఉన్నతాధికారుల నుంచి ప్రశంస పత్రాలు అందుకున్నారు... ఆగస్టు 15 రోజున స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ చేతుల మీదుగా ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంస పత్రం అందుకున్నారు..ఈ సందర్భంగా నియోజవర్గంలో ని ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.. నియోజవర్గ స్థాయి అధికారిగా సీఐ వెంకటరమణ పలు సామాజిక సేవలలో ఉచిత వైద్య శిబిరం లోను, పాల్గొంటూ ఆయన సమాజం కోసం చేస్తున్న కృషి పట్టుదల, ప్రజలతో మమేకమయ్యే తీరు ప్రశంసనీయమని పలువురు ఆయన సేవలను కొనియాడారు.









# అనంతలో ఉవ్వెత్తున సేవ్ ఆర్డీటి ఉద్యమం!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇక ఆర్డీటి ద్వారా సేవలు పొందిన పేదలే రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేస్తూ.. ప్రభుత్వాలతో తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే సేవ్ ఆర్డీటి పేరుతో జిల్లా ఎస్సీ,ఎస్టీ అఖిలపక్ష కమిటి ఆధ్వర్యంలో సోమవారం అనంతపురము కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన పొలికేకకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి మహిళలు, యువత, వృద్దులు, దివ్యాంగులు వేల సంఖ్యలో బస్సులు,ఆటోలు, ఐచర్ వాహనాల్లో తరలివచ్చారు. తొలుత ఈ వాహనాలన్నింటిని స్థానిక ఆర్ట్స్ మైదానంలో నిలిపి.. అక్కడి నుంచి అఖిలపక్ష నాయకులు, తరలివచ్చిన ప్రజలు.. తప్పెట కళాకారులు..వివిధ కళారూపాలతో హాజరైన మహాప్రదర్శనగా ర్యాలీ బయలుదేరారు. సేవ్ ఆర్డీటి... ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ పేరుతో పెద్ద ఎత్తున ప్లకార్డులు చేతపట్టుకుని. నినాదాలు చేశారు. ఈ ర్యాలీకి ఊహించని విధంగా..వేల సంఖ్యలో మహిళలు తరలివచ్చి.ప్రదర్శనలో కదం తొక్కారు. టవర్‌క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ప్రదర్శనలో ప్రజలు పాల్గొన్నారంటే... ఇంతటి మహాప్రదర్శన ర్యాలీ ఇటివల కాలంలో జిల్లాలో ఎక్కడ జరగలేదు. దీన్ని బట్టి చూస్తే ఆర్డీటి సేవలు ప్రజల్లో ఎంతవరకు వెళ్లాయో తెలిసిపోతుంది.


## పోలీసులు బ్యారికెడ్లు అడ్డుపెట్టినా తొసుకెళ్లి.. కలెక్టరేట్ ప్రధాన గేట్లు ఎక్కిన ఆందోళనకారులు

కలెక్టరేట్ వద్ద రోడ్డు బైఠాయిస్తున్న వేలాది మంది ఆర్డీటి లబ్దిదారులు, యువత, మహిళలు ఒక్కసారిగా కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఆందోళనకారులు బ్యారికెడ్లను తోసేసి.. పోలీసులను తోసుకెళ్లి.. కలెక్టరేట్ ప్రధాన గేట్లు ఎక్కి.. సేవ్ ఆర్డీటి నినాదాలు చేశారు. మహిళలు సైతం బ్యారికేడ్లను ఎక్కి సేవ్ ఆర్డీటి నినాదాలు చేశారు. దాదాపు మూడగంటల పాటు కలెక్టరేట్ ప్రధానద్వారం పోలీసులకు... ఆందోళనకారుల మధ్య తోపులాట...వాగ్వావాదాలు.. తీవ్ర ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో ఆందోళన కారుల వద్దకు వచ్చిన ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణశర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్, డిఆర్వో మలోలా, ఆర్డీవో కేశవనాయుడులు వచ్చి.. ఆర్డీటి ఎఫ్‌సీఆర్ రెన్యువల్ పై ఇక్కడ పరిస్థితులను ..అవశ్యకతను, ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## ఆర్డీటి ఎఫ్ఎస్ఆర్ఏ రెన్యువల్ చేయకపోతే జరగబోయే పరిణామాలకు ప్రభుత్వాలదే బాధ్యత

**ఆర్డీటి లబ్దిదారులు... అఖిల పక్ష నాయకులు**

ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఆర్డీటి సంస్థ అనేది ఒక సేవా ట్రస్టు కాదు... పేద ప్రజల గుండె చప్పుడు. ఆ సంస్థ లేకపోతే మా బతుకులు నేటికి హినమైన స్థితిలో ఉండేవి. .అలాంటి ఆర్డీటికి విదేశీ నిధులు రాకుండా.. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏ నిలిపివేయడం దుర్మార్గం.ఈ పోలికేక మహాధర్నాలో అఖిలపక్ష నాయకులు బీసీఆర్ దాస్, అక్కులప్ప, సాకే హరి, యల్లన్న, కుందుర్పి ఓబయ్య, ఉమామహేశ్వరి,శీనా, శిరిశాల అంజి, శివశంకర్ నాయక్, అంజి నాయక్, నగేష్, బాణిశీ శీనా, దాసగానిపల్లి కుల్లాయప్పతో పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాలు, మండలాలు, గ్రామీణ కమిటిల నాయకులు, కార్యకర్తలు, ఆర్డీటి అభిమానులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో విద్యార్థుల్లో అవగహన ... సోమవారం మండల కేంద్రంలోని కె.జి.బి.వి, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలలో ఈరోజు సైబర్ నేరాలు- అనర్థాలపై పోలీసులు అవగాహన చేపట్టారు. "సురక్ష" ఎల్ఈడి డిస్ప్లే బొలేరో వాహనాన్ని ఆయా గ్రామాలు మరియు పాఠశాలలకు తీసికెళ్లి నేరాలపై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయిస్తూ ప్రజలు/ విద్యార్థులను అప్రమత్తం చేశారు. గుడ్ టచ్ %డ% బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు( డిజిటల్ అరెస్టు, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్, ఫైల్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ )... రోడ్డు ప్రమాదాలు నియంత్రణ ( హెల్మెట్ / సీట్ బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాల పాటింపు) ...గంజాయి, మాదక ద్రవ్యాలు, అనర్థాలపై అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ గంగన్న, పోలీసులు కృష్ణా రెడ్డి, పాల్గొన్నారు..

# ఎంజెపి పాఠశాలకు సీసీ కెమెరాలు అందజేత



లేపాక్షి, మేజర్ న్యూస్: హిందూపురం శాసన సభ సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలు మేరకు సోమవారం మండలంలోని లేపాక్షి మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థుల భద్రత కల్పించడం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు గాను ప్రిన్సిపాల్ సుందరరాజు కి రూ .45 వేలు టీడీపీ మండల కన్వీనర్ అభిలాష్, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఈ. జయప్ప మాజీ ఎంపీపీ అనంద్ కుమార్ లు అంద జేయడం జరిగింది. విరాళం అందజేసిన టిడిపి నాయకులకు ప్రిన్సిపాల్ ధన్య వాదాలు తెలియ జేశారు .ఈ కార్య క్రమంలో ఎంజె పి పాఠశాల ప్రిన్సిపాల్ సుందర్ రాజ్ పాఠశాల సిబ్బంది టీడీపీ నాయకులు వెచ్చం సుబ్రమణ్యం, కోడిపల్లి నాగరాజు, స్కూల్ కమిటీ ఛైర్మన్ షఫీవల్లా, మాజీ ఎంపీటీసీ అశ్వర్థప్ప, లక్ష్మీనారాయణ, తిరు మలేశు, హరి, అనిల్ , టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



కదిరి, మేజర్ న్యూస్: ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ద్వారా 16347 పోస్టుల భర్తీ చేయడాన్ని హర్షిస్తూ.. సోమవారం జిల్లా ప్రధాన కార్యదర్శి సల్మాన్ ఖాన్ ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 14 ఏళ్లు ముఖ్యమంత్రి హెూదాలో దాదాపు 13 డిఎస్సి లు నిర్వహించి ఒక లక్ష 80 వేల పోస్టులను భర్తీ చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 36 19 మంది కాంటాక్ట్ లెక్చరర్ల పునరుద్ధరణ చేశారని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల వ్యవధిలో రికార్డ్ ది స్థాయిలో డి ఎస్సి ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో తనకల్లు తెలుగు మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, తెలుగు జిల్లా నాయ కులు శివకుమార్, టిఎన్ ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి రోషన్, కదిరి పట్టణ అధ్యక్షుడు అనిల్, మధు, రాజు, తది తరులు పాల్గొన్నారు.

# సచివాలయాలకు 43 నూతన వీల్ బారోస్ పంపిణీ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయం నందు నూతన 43 వీల్ బారోస్ లను తెప్పించడం జరిగినది. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున వీల్ బారోస్ నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల్లో చెత్త సేకరణకు ఈ వీల్ బారోస్ చాలా ఉపయోగకరంగా ఉంటాయని, 38 వార్డులలో 43 సచివాలయాలకు ఒక్కొక్క సచివాలయంనకు ఒకటి చొప్పున మొత్తం 43 వీల్ బారోస్ పంపిణీ చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దుర్గా నవీన్, అంజి, ఎమ్.ఈ. దస్తగిరి, డి.ఈ.ఈ.లు వాణి, లోకేష్, ఏ.ఈ.లు జనార్దన్, శంకర్, రాజేంద్ర, శానిటరీ ఇన్స్ పెక్టర్ లు శంకర్, నిజాముద్దీన్ పాల్గొన్నారు.




# ప్రకృతితోనే మానవ వికాసం సాధ్యం

## – ప్రకృతిని కాపాడడం సామాజిక బాధ్యత – వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ అనంతపురం రామచంద్ర మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో "మానవ వికాసానికి ప్రకృతితో శృతి కలిగి ఉండడం చాలా అవసరం" అనే అంశం పైన వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం రామచంద్ర మిషన్, కామన్వెల్త్ మరియు యునెస్కో సౌజన్యంతో భారతదేశంలోని అన్ని కళాశాలల విద్యార్థులకు ఒక ఉత్తమ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయిలో దేశ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు అందించడం జరుగుతుంది అని, అలా ఈ సంవత్సరం కూడా వైద్య విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ మాట్లాడుతూ మానవ వికాసానికి ప్రకృతి ఎంతగానో తోడ్పడుతుందని, అందుకనే ప్రకృతితో శృతి కలిగి ఉండడం చాలా అవసరమని, ప్రకృతిని భావితరాల కోసం కాపాడడం సామాజిక బాధ్యతని సామాజిక బాధ్యత అని తెలిపారు. వ్యాసరచన పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థి జవాబు పత్రాన్ని శ్రీరామచంద్ర మిషన్ కు అందించడం జరుగుతుందని, బహుమతులు వచ్చే నెలలో తెలియజేస్తారని తెలిపారు. హార్ట్ ఫుల్ మెడిటేషన్ శిక్షకులు శరీర ధర్మ శాస్త్ర ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ సరళ, పీడియాట్రిక్స్ డాక్టర్ శంకర్ నారాయణ లు న్యాయ నిర్ణేతలు గా




వ్యవహరించిన ఈ పోటీలలో గెలుపొందిన రేడియాలజీ పి.జీ డాక్టర్ డి రజిత, ఫిజియాలజీ పీజీ డాక్టర్ ఎం రేణుక, వైద్య విద్యార్థులు ఓరుగంటి నిత్యశ్రీ, వాల్మీకి సాయి విష్ణు ప్రియ, శ్రీ సాయి, పి ఆర్ శ్రీ చరిత, హర్ష శ్రీ విష్ణు, ప్రీతం, బృంద రాజ్, కె ఎస్ ముస్కాన్, హిమ వంశీ, రాజశేఖర్ రెడ్డి,లకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ శిక్షకులు ఫిజియాలజీ హెచ్ డి హెచ్ఓడి డాక్టర్ సరళ, పీడియాట్రిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకరనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడులు ప్రశంసా పత్రము మెడల్స్‌తో సత్కరించారు.

# జిల్లా కుర్ణి చేనేత సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరంలోని దేవాంగ భవనంలో సోమవారం కుర్ణి కుల సభ్యుల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి జిల్లాలోని ఆత్మకూరు, కళ్యాణదుర్గం, కణేకల్లు, డి.హీరేహాళ్, ఉరవకొండ, ధర్మవరం, హిందూపురం, గుంతకల్లు తదితర ప్రాంతాలను కుర్ణి కులస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లా కుర్ణి చేనేత సంక్షేమ సంఘం కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా కునే బసవరాజు, బండ రాజప్ప, జిల్లా అధ్యక్షులుగా బండ రఘు, ఉపాధ్యక్షులుగా కూన ప్రహ్లాద, అనప బాలాజీ, కార్యదర్శిగా బుట్ట తిప్పేస్వామి, సంయుక్త కార్యదర్శిగా బుదూర్ శివశంకర్, కోశాధికారిగా రోడ్డ మహదేవ్ ప్రసాద్, బుదూర్ నీలకంఠలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు.

# వీధిలైట్లు ఏర్పాటు



నల్లమాడ, మేజర్ న్యూస్: మండలంలోని దొన్నికోట గ్రామంలో ఇటీవల విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా వీధిలైట్లు పాడై చీకటిగా మారడంతో గ్రామస్తులు వినతి మేరకు సర్పంచ్ రాగినేని సరస్వతి ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. దీంతో గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు నాయుడు, రామకృష్ణ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# దాతల సహకారంతో అన్నదానం

పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 100 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు. అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు. పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి, దాతలు ఓబులేసు, సుబ్బయ్య,వెంకటేష్ పాల్గొన్నారు.



# బాలికా చైతన్యం దిశగా మిషన్ శక్తి సంకల్ప్

కొత్తచెరువు, మేజర్ న్యూస్: చదువుతోనే అమ్మాయిల భవితకు భద్రత లభిస్తుందని బాలికల్లో చైతన్యం దిశగా మిషన్ శక్తి సంకల్ప అవేర్నెస్ లక్ష్యమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ అయ్యగారి రజిత పేర్కొన్నారు. పుట్టపర్తి సీడీపీఓ జయంతి ఆదేశాల మేరకు సోమవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ అయ్యగారి రజిత,భారతి దేవి ఆధ్వర్యంలో కొత్తచెరువు మండలం మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య, బేటీ పడావో బచావో సంకల్ప స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ కింద అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిడిపివో జయంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లను బతకనిద్దాం! ఆడపిల్లను చదవనిద్దాం!! తల్లి గర్భంలోనే ఆడపిల్లని చిదిమేస్తున్నారు అలాంటి సమాజం నుంచి ఆడపిల్లలకు రక్షణ కల్పించాలి. ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరం చదువుతోనే తనకు భద్రత లభిస్తుంది. ఎదుగుతూనే ఏది మంచి స్పర్శ, ఏది చెడు స్పర్శ తెలుసుకుని నో చెప్పడం నేర్చుకోవాలన్నారు. ఫోక్సో,చైల్డ్ లేబర్,బాలల హక్కులు చట్టాలులపై అవగాహన కల్పించారు. బాలికలు అత్యవసర సమయాల్లో సమయస్ఫూర్తితో మెలగాలని గట్టిగా అరిచి సహాయాన్ని కోరడంతో పాటు , చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 112, 100, 114, 181 కు ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. గట్టిగా సంకల్పించుకుంటే సాధ్యం కానిది ఏది లేదని పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకున్నాకే వివాహం గురించి ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అయ్యగారి రజిత, భారతీదేవి తో పాటు బాలికల ఉన్నత పాఠశాల హెచ్ ఎమ్ , కౌన్సిలర్ వనజాక్షి, సమతా ఎన్ జి వో సభ్యురాలు సునిత, కొత్త చెరువు అంగన్వాడీ కార్యకర్తలు షర్మిల, ఉమాదేవి, శ్రీదేవి,సరస్వతి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్‌లో సైన్ బోర్డుల ఏర్పాటు




పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దవడగూరు ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు రోడ్డు నియంత్రణ చర్యలులో భాగంగా మిడతూరు నుండి గేట్స్ కళాశాల మధ్యలో ఉన్న జాతీయ రహదారిపై తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ల వద్ద వాహన చోదకులను అప్రమత్తం చేస్తూ సిద్ధం చేసిన సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ ప్రదేశం యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా స్లో గా డ్రైవ్ చేయాలి... రోడ్డు దాటు సమయంలో కుడి ఎడమలు గమనించవలెను హెల్మెట్/సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణం చేయరాదు అని పరిమితికి మించి ప్రయాణీకులకు అనుమతి లేదు మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదుఇలా పలు నినాదాలతో డ్రైవర్లను అప్రమత్తం చేస్తూ సైన్ బోర్డులను ఏర్పాటు చేశారు.

# మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినోత్సవం

- ధర్మవరం లో మెగా రక్తదాన శిబిరం
- రక్తదానం చేసిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపిన హరీష్ బాబు



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా ధర్మవరం పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా, సత్యన్నసేన ఆధ్వర్యంలో మరియు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం ప్రాంగణంలో సోమవారం ఉదయం మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది కార్యకర్తలు, యువతీ యువకులు, సామాజిక సేవా నిబద్ధత కలిగిన ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను రక్షించే అవకాశం లభించిందని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని సత్యన్నసేన ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మరియు సత్యన్నసేన ప్రతినిధులు మాట్లాడుతూ %-%"రక్తదానం అనేది ప్రాణదానం. మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ స్ఫూర్తితో సత్యన్నసేన చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి దోహదపడుతున్నాయి. ధర్మవరం ప్రజలు ఇంత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నాం" అని పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం ధర్మవరం పట్టణంలో ఒక గొప్ప సేవా యజ్ఞంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, సత్యన్నసేన ప్రతినిధులు బాలు, విక్రమ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పక పాటించండి

మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు
పలు పాఠశాలను ఆకస్మిక తనిఖీ ...
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి..



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో మెనూ తప్పక పాటించాలని మెనూ తప్పితే కఠిన చర్యలు తప్పవని రామగిరి మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం రామగిరి మండలం లో ఉన్న పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబం ధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని విద్యను అందించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. గంగంపల్లి తండాలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారితో కాసేపు ముచ్చటించారు. అలాగే మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను కూడా సందర్శించి 10వ తరగతి విద్యార్థుల సెల్ఫ్ అసెస్మెంట్ వన్ మార్కుల వివరాలను వారి విద్యా ప్రగతిని గుర్చి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అమీనా బేగం, గంగంపల్లి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్వేల నుంచి విముక్తి కల్పించాలని వినతి



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వేల నుంచి తమకు విముక్తి కల్పించాలని కోరుతూ సచివాలయ ఉద్యోగుల జేఏసీ నాయకులు సోమవారం స్థానిక ఎంపీడీఓ నరసింహానాయుడుకి వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ సర్వేల పేరుతో తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టే ప్రతి సర్వేను తమతో చేయించి, తమను వాలంటీర్లను చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ సర్వేల నుంచి తమకు విముక్తి కల్పించాలని వారు కోరారు. అలాగే, నేషనల్ ఇంక్రిమెంట్లను సచివాలయ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.తాము నిర్దేశించిన గడువులోగా తమ సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళ్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూర్య, గంగాధర, రాజ్ కుమార్, మారుతి, రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలసముద్రంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజల లకు త్రాగు నీటి సౌకర్యం మెరుగు పరచడానికి 69 వేల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకును నిర్మించనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మాజీ యంపిపి విద్య ధరణి, మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మల శ్రీధర్, సింగల్ విండో అధ్యక్షులు చంద్ర మనోహర్, నరసింహ మూర్తి, ఉమాశంకర్, గంగాధర్, మండల తెలుగు దేశం పార్టీ నాయకులు, పాలసముద్రం తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..

మరొకరికి తీవ్ర గాయాలు .





**ఉరవకొండ మేజర్ న్యూస్:.** ఇద్దరు యువకులు వెళు తున్న ద్విచక్ర వాహనాన్ని ఒక లారీ ఢీకొనడంతో ఒకరు మృతి చెందడంతో మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన ఉరవకొండ మండలం చిన్న ముష్టూర్ సమీపంలో సోమవారం రాత్రి 8 .30 గంటల సమయంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు. మండలంలోని మూలగిరిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంలో ఉరవకొండ వైపు వస్తున్నారు. జాతీయ రహదారి మీదుగా అనంతపురం వైపు వెళు న్న గుర్తు తెలియని లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో అజయ్ ( 19 ) అక్కడికక్కడే మృతిచెందగా మరో యువకుడు జగన్ కు కుడికాలు, కుడి చేయి విరిగి తీవ్ర గాయాలయ్యాయి . తీవ్ర గాయాలైన జగన్ను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పడంతో వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించారు. ప్రమాదంలో మృతి చెందిన అజయ్ మృతదేహాన్ని ఉరవకొండ శవాగారానికి తరలించారు . పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .

# నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయండి

-మండల వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
-సి ఎస్ డి టి జ్యోతి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** రేషన్ షాప్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని సి ఎస్ డి టి జ్యోతి అన్నారు . సోమవారం స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దిదారులకు మండల వ్యాప్తంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా సి ఎస్ డి టి జ్యోతి కార్డుల పంపిణీ పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 12717 స్మార్ట్ రేషన్ కార్డులను అన్ని రేషన్ షాపు కేంద్రాల్లో పంపిణీ చేస్తున్నారని క్యూఆర్ కోడ్ తో ఉన్న స్మార్ట్ కార్డులను ప్రభుత్వం లబ్దిదారులకు అందిస్తోందని తెలిపారు ఈ కార్డుల ద్వారా అక్రమాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఆమె సూచించారు . అదేవిధంగా బండమీద పల్లి గ్రామంలో మండల తెదేపా ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచు తిరుపాల్, రేషన్ షాప్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు .

# 10మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎన్టీఆర్ వైద్య సేవల విషయంలో వైసీపీ దుష్ప్రచారం
- పరిటాల శ్రీరామ్



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ వైద్య సేవ ల విషయంలో ప్రభు త్వం పై వైసీపీ చేస్తున్న దుష్ప్ర చారాన్ని నమ్మవద్దని ధర్మ వరం టీడీపీ ఇన్ ఛార్జి పరి టాల శ్రీరామ్ సూచించా రు. ధర్మవరం నియోజకవర్గంలోని పలువురికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మొత్తం 10మందికి 9.95లక్షల రూపాయల చెక్కులను శ్రీరామ్ అందజేశారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ఆయనతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలు అందక.. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి ఆదుకుంటున్నారన్నారు. అయితే గత కొన్ని రోజులుగా మెడికల్ కళాశాలల నిర్మాణాలు, ఎన్టీఆర్ వైద్య సేవల విషయంలో దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని.. మెడికల్ కళాశాలలతో పాటు ఎన్టీఆర్ వైద్య సేవల్ని ఎక్కడా ప్రైవేటుపరం చేయడం లేదన్నారు. పేదలకు వైద్యాన్ని మరింత చేరువ చేసే విధంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలు ఉంటాయని శ్రీరామ్ స్పష్టం చేశారు...

# నిజాయితీ కార్యకర్తకు బీజేపీ గుర్తింపు

గొట్లూరు సహకార సొసైటీ డైరెక్టర్గా గొడ్డిటి వెంకటేష్ రాయల్
- కష్టపడే కార్యకర్తలకు బిజెపిలో గుర్తింపు
-హరీష్ బాబు



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** గొట్లూరు గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కట్టుబాటుతో పనిచేస్తున్న సామాన్య కార్యకర్త గొడ్డిటి వెంకటేష్ రాయల్ కి గొట్లూరు సహకార సొసైటీ డైరెక్టర్ పదవి లభించింది. వెంకటేష్ గత కొన్ని సంవత్సరాలుగా బీజేపీలో నిజాయితీగా, అంకితభావంతో పార్టీ బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజల సమస్యలకు అండగా నిలుస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఆయనకు పార్టీ తరఫున కొత్త పదవి అవకాశం లభించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ బాధ్యతను తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లు నాపై చూపిన విశ్వాసానికి ఎల్లప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటానన్నారు. సహకార సొసైటీ డైరెక్టర్గా నాకప్పగించిన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తాను అని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, కొత్తగా నియమితుడైన వెంకటేష్ రాయల్ ని సన్మానించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల ఆయన కృషి, క్రమశిక్షణను హరీష్ బాబు అభినందించారు.

# కళ్ళు లేని కబోదిలా మంత్రి సవిత ప్రవర్తిస్తున్నారు..

## – వైకాపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి



పుట్టపర్తి, మేజర్ న్యూస్: కళ్ళు లేని కబోదిలా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రవర్తిస్తున్నారని వైకాపా ఎస్సీ సెల్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి లోని వైకాపా కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రతినిధులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు మంజూరు కాగా, అందులో శ్రీ సత్యసాయి జిల్లాలోని పెనుగొండలో వైద్య కళాశాల నిర్మాణంలో ఉండగా, ఎక్కడో ఒకవైపు నిర్మాణాలు పరిశీలించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నిర్మాణ పనులు అసలు జరగడంలేదని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. దాదాపు 70 శాతం కళాశాల నిర్మాణ పనులు గత ప్రభుత్వంలో పూర్తికాగా, ఆ భవనాలు మంత్రికి కనిపించలేదా అని నరసింహమూర్తి ప్రశ్నించారు. రామగిరి మండలంలోని ఏడు గుర్రాల పల్లి తో పాటు, మడకశిర నియోజకవర్గం లోని ఎం రంగాపురం గ్రామంలో మైనర్ బాలికలపై అత్యాచారం జరిగితే అధికార పార్టీ నేతలు ఎందుకు స్పందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తిప్పన్న, జిల్లా అధికార ప్రతినిధులు ఫోటో సాయి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి రూ.2,01,116 విరాళం



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణం లోని గాంధీ సర్కిల్లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం నిర్మాణానికి శాశ్వత సభ్యత్వం కోసం సోమవారం పి.ఎస్. జనార్దన్, పూర్ణిమ, వారి కుమారుడు మనోజ్ లు రూ. 2,01,116 విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాఘవేంద్ర, కార్యదర్శి నిమ్మకాయల రాము, కమిటీ సభ్యులు ఎన్ఆర్ఎస్ నవీన్ పాల్గొన్నారు.

# పౌష్టికాహార మహోత్సవంపై అవగాహన



లేపాక్షి,మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల ఆదేశాల మేరకు సోమవారం హిందూ పురం సిడిపిఓ వరలక్ష్మి అధ్యక్షతన సిరివరం జడ్పీహె చ్ఎస్ స్కూల్ విద్యార్థులకు లేపాక్షి సూపర్వైజర్ లక్ష్మి పౌష్టికాహార మహోత్సవంలో భాగంగా అవగాహన కల్పించారు. పౌష్టికాహారం సమ తుల్యంగా తీసుకున్నప్పుడు అనీమియా గురికాకుండా ఉండగలరని అవగాహన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచి వాలయం గ్రామ మహిళ పోలీసులు శ్రీలక్ష్మి, శిరీష, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల ఉపా ధ్యాయులు, పాల్గొ న్నారు.

# మండల ఉద్యోగులకు ఘన సన్మానం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధు లు నిర్వహిస్తూ ప్రమోష న్లపై ఇతర ప్రాంతాలకు వెళుతున్న ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, ఈవో ఆర్ డి శకుంతలను సోమ వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ప్రజా ప్రతిని ధులు, అధికారులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారు మండల ప్రజలకు చేసిన సేవలను కొని యాడారు. ఎంపీపీ రమణారెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ కమ్మల వెంకటరమణ, సర్పంచులు హర్షవ ర్ధన్ నాయుడు, విష్ణు, పంచ రత్నమ్మ, నాగరాజు, కృష్ణారెడ్డి, బేకరీ నాగరాజు, అధికారులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు నిర్మూలన అందరి బాధ్యత



కదిరి, మేజర్ న్యూస్పట్టణంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నందు ఆలయ ఈవో శ్రీని వాసులు రెడ్డి అనుమతితో రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు మాట్లాడుతూ బాల్యవివాహం సాంఘిక దురాచారం, చట్ట రీత్యా నేరం, అమ్మా యి కి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం జరిపించాలి. ఆలయం నందు ఇంత వరకు బాల్య వివాహం జరిపించలేదన్నారు. ఈ కార్యక్రమం లో రెడ్స్ కోఆర్డినేటర్ ఎల్లప్ప, సిబ్బంది మనోహర్, ధర్మతేజ పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అమలు చేయాలి

## – చేనేత కార్మిక సంఘం నాయకులు



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలా నారాయణ స్వామి, మండలంలోని చేనేత కార్మికులు సోమందే పల్లి డిప్యూటీ తాసిల్దార్ రెడ్డిశేఖర్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం శీలా నారాయణ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన భాగంగా చేనేతలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ చేనేత దినోత్సవం రోజున చేనేతలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు హామీ ఇవ్వడం జరిగిందని, వెంటనే ఆహామిని కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమలు చేయాలని కమిషనర్ విద్యు త్తుకు బిల్లులు చెల్లించాలని అక్కడక్కడ మాత్రమే బిల్లులు వస్తున్నాయని పత్రికా ముఖంగా చెప్పడం జరిగింది. కానీ ఇంతవరకు ఎక్కడ కూడా ఉచిత విద్యుత్తు ఇంతవరకు అమలు చేయడం లేదని, 50 సంవత్స రాలు నిండిన చేనేత కార్మికుడు చేనేత పెన్షన్ కోసం 2023 ఏడాదిలో దరఖాస్తు చేసుకుని పెన్షన్ కోసం ఎదురు చూడడం జరుగుతుంది. చేనేత పెన్షన్ కోసం అప్లై చేసుకొన్న వారందరికీ చేనేత పెన్షన్ లు మంజూరు చేయాలని, అదేవిధంగా చేనేత కార్మికులు పరికరాలు, వర్క్ షెడ్లు కోసం ఇంతకు మునిపే దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అధికారులు వచ్చి ఎంక్వయిరీ చేయడం కూడా జరి గింది కానీ ఇంతవరకు పరికరాలు, వర్క్ షెడ్లు మంజూరు కావడం లేదు సోమందేపల్లి లో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న క్లస్టర్ లిస్టులో నిజమైన చేనేత కార్మికులకు అన్యాయం జరుగు తోంది. చేనేత కార్మికు లను వదిలి పవర్లూమ్ కార్మికులను క్లస్టర్ లో చేర్చుకోవడం జరుగుతోంది. నూతనంగా ఏర్పాటు అయ్యే క్లస్టర్ లో చేనేత కార్మికులకు న్యాయం జరగాలని. చేనేత భరోసా రూ .25వేలు ప్రతి ఒక్క చేనేత కార్మికునికి న్యాయం జరిగేలా విధివిధానాలు ప్రకటిం చాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం తరపున డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో దాసరి సుధాకర్, మామిళ్ళ శ్రీనివాసులు, మనతూరి ఈశ్వర్, కొత్తపల్లి బెస్త కిష్టప్ప, కుమ్మర కిష్టప్ప, ఈడిగ నాగరాజు, వడ్డీ నాగరాజు, పామిశెట్టి మల్లికార్జున, బెస్త వెంకటేశ్వర్లు, కాశీం, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# తెదేపాలో చేరికలు

## – పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంప్ కార్యాలయం లో సోమవారం రొళ్ల మండలం గొల్ల హట్టి గ్రామానికి రంగప్ప, లక్కప్ప, కెంపెగౌడ, రెడ్డప్ప, పాండురంగప్ప, పూజారి గోవిందప్ప, ముద్దారెడ్డి, మంజునాథ్ తో పాటు 10 కుటుంబాలు పార్టీని వీడి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో తెదేపా పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన నాయకులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పసుపు కండువా కప్పి తెదేపా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును నాయకులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగకార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, జడ్పిటిసి ఉమేష్, నరసింహమూర్తి,మండల కన్వీనర్లు ఈరన్న, లక్ష్మీ నరసప్ప, కృష్ణమూర్తి, తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి , కుమార్ స్వామి, గణేష్, నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అగ్రికల్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ బంగారు కృష్ణమూర్తికి సన్మానం



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ బంగారు కృష్ణ మూర్తిని సోమవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో బీసీ నాయ కులు, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత నాగరాజు ఆధ్వర్యంలో పూలమాల వేసి, దృశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లు బీసీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. బీసీ వర్గానికి చెందిన బంగారు కృష్ణ మూర్తి కి రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ గా ఎంపిక చేయడం హర్షనీయం తెలిపారు. సందర్భంగా నాయకులు బంగారు కృష్ణ మూర్తి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ,లక్ష్మీనారాయణ, రమణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవంకపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు దాతలు విరాళం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని ఎర్ర వంకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు సమస్యలు విద్యార్థులకు ఎదుర వుతుండడంతో ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తుల పక్కిరప్ప, నారా యణ, నాయకులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన తులసమ్మభర్త దివంగత మాజీ సర్పంచ్ గనే నాయక్, వారి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డాక్టర్ రాంబాబు నాయక్ 20వేలు విజయవాడ సెక్రెటేరియట్లో ఏటిఓ గా.విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జయమ్మ 10వేలు , గోపి నాయక్ జెమ్మి బాయిల కుమారుడు డాక్టర్ బాబుజి నాయక్ 10వేలు, ఒడిసి మండలం తిప్పేపల్లి గ్రామానికి చెందిన మాత్రే నాయక్ కుమారుడు డాక్టర్ ఆనంద్ నాయక్ రూ.10వేలు అందజే సినట్లు తెలిపారు. పాఠశాల మొత్తానికి 50వేల రూపాయలను పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అందజే యడంతో వారు సంతోషం వ్యక్తం చేసి పాఠశాల అభివృద్ధికి పాటుపడిన దాతలు అందరికీ విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యా యులు కృతజ్ఞతలు తెలియజేశారు. శుద్ధ జల నీటి ఆర్వో యం త్రాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల దాహార్తిని తీర్చారు. అదేవిధంగా తరగతి గదుల్లో విద్యుత్ సౌకర్యం లేకపోవడం చేత విద్యార్థులకు ఎన్నో ఉపయోగకరమైన విషయాలు తెలుసుకునేందుకు తరగతి గదిలో విద్యుత్ సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అధునాతన పరిజ్ఞానాన్ని అందిపు చ్చుకునేందుకు విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు పెద్దయ్య, ఉపాధ్యాయులు అశ్వర్థ, సుభాష్ నాయక్, షరీఫ్, వసుంధర, ఓబులేసు, అవనిజా లు ఉన్నారు.

# సజావుగా మండల సర్వసభ్య సమావేశం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్య లయంలో ఎంపీపీ రమణారెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో రఘు నాథ్ గుప్తా ఆధ్వర్యం లో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. అన్ని శాఖల అధికారులు హాజరై కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకా లను వాటి వివరాలను సమగ్రంగా వివరిం చారు. ఎంపీపీ రమ ణారెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి, అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి మెలిసి పనిచేయాలని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరి ష్కరించే విధంగా చర్యలు చేపట్టాల న్నారు. వైద్యాధికారిని అలేఖ్య మాట్లాడుతూ స్వస్థివార్ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగం గా ఈనెల 17 నుండి అక్టోబర్ రెండు వరకు శిబిరాలు నిర్వహిం చడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలు శాఖల అధికా రులు హాజరై ప్రభుత్వ పథకాలను సమగ్రంగా వివరించారు. ప్రజా ప్రతినిధులు అధికా రులు హాజరయ్యారు.

# ప్రజలు సంతోషంగా ఉంటే జగన్మోహన్‌రెడ్డి ఓర్చుకోలేరు

- ఇది మంచి ప్రభుత్వం.. మంచినే చేస్తుంది
- కొండారెడ్డి చెరువుకే కాదు.. ముత్యాలచెరువుకు కూడా నీటితో నింపుతాం
- 33మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట





**కదిరి, మేజర్ న్యూస్ :** వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ప్రజలు సంతోషంగా ఉంటే ఓర్చులేకపోతున్నారని, కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక ప్రజల అభివృద్ధి, సంక్షేమం చేస్తుంటే జగన్ చూసి తట్టుకోలేక పోతున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. సోమవారం పట్టణం లోని ఆర్అండ్‌బీ బంగ్లా నందు నియోజకవర్గంలోని 33మందికి రూ.30లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బాధితులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటి వరకు నియోజకవర్గంలోని బాధితులకు సీఎంఆర్ఎప్ ద్వారా రూ. 1.60 కోట్లకుపైగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంజూరు చేసినట్లు తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుంటే ఓర్చుకోలేక పోతున్నారని, ఎద్దేవా చేశారు. తలుపుల మండలంలోని కొండారెడ్డి చెరువుతో పాటు దాని కింద చెరువులకు నీటిని నింపుతామని అంతే కాదని ముత్యాల చెరువును కూడా నింపుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే గాండ్లపెంట మండలానికి నీటిని అందించేందుకు టెండర్ తుది దశకు వచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు చిత్తశుద్ధితో పనిచేయడం జరుగుతోందన్నారు. కానీ వైసీపీవారిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సమావేశంలో తెదేపా నాయకులు అప్పిరెడ్డి వెంకట్రామిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

- దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం - జేసీ - మోక్షం గుండం విశ్వేశ్వరయ్య విగ్రహం ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ జేసీ



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఇంజనీర్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షం గుండం విశ్వేశ్వరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, సంపత్ కుమార్ ఎస్.ఈ పుట్టపర్తి, జేమ్స్ జయచంద్ర ఎస్. ఈ అనంతపురం, పద్మనాభ పిళ్ళై ఈ.ఈ గుత్తి హాజరయ్యారు.అనంతరం అధికారులతో కలిసి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి మోక్షం గుండం విశ్వేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూలమాల సమర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ భారతరత్న అవార్డు గ్రహీత మోక్షం గుండ%శీ% విశ్వేశ్వరయ్య పుట్టినరోజు సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకమని అన్నారు. అనంతరం ఇంజనీర్స్ డే సందర్భంగా విద్యుత్ అధికారులు జేసీ కి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు డి.ఈ, ఏపీ ట్రాన్స్కో, ఏపీ జెన్కో, విద్యుత్ ఈ.ఈ, డి. ఈ.ఈ లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

ఇంజనీర్స్ డే సందర్భంగా డి. ఈ ప్రభాకర్ రావు విద్యుత్ అధికారులతో కలిసి కృష్ణ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కోసం మందులు కూడా పంపిణీ చేశారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీతకు ఘనంగా జన్మదిన వేడుకలు..

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణానికి చెందిన ప్రొఫెసర్ పద్మశ్రీ డాక్టర్ ఎం.కే.శ్రీధర్ ఒక భారతీయ విద్యావేత్త, పరిశోధకుడు,విద్య విధాన నిపుణుడు భారతదేశంలో ఉన్నత



విద్యారంగంలో విధాన సంస్కరణల కు చేసిన కృషి కి గాను 2024 లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డు అదేవిధంగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం నుండి కర్ణాటక రాజ్యోత్సవ అవార్డు పురస్కారాలను అందుకున్నారు. ఈయన బెంగళూరులోని విజయ కాలేజీలో సీనియర్ లెక్చరర్ గా ఆ తర్వాత బెంగళూరు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్, డైరెక్టర్, డీన్ గాపనిచేశారు.అలాగే మైసూర్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎం.కే.శ్రీధర్ 71 వ జన్మదిన శుభ సందర్భంగా హిందూపురం పట్టణంలోని సరస్వతి విద్యా మందిరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ ఎం.కే.శ్రీధర్ మాట్లాడుతూ సరస్వతి విద్యా మందిరంలో విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవడం నా అదృష్టంగా భావిస్తూ నా 71 వ జన్మదిన వేడుకలు నేను చదువుకున్న విద్యాలయంలో ఇంత పెద్ద ఎత్తున విద్యార్థులతో జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. హిందూపురంలో ప్రముఖ ఫ్రీడమ్ ఫైటర్ స్వర్గీయ కల్లూరు సుబ్బారావు.అప్పట్లో పద్మశ్రీ మొదటి అవార్డు గ్రహీతగా నిలిచారు రెండవ స్థానంలో హిందూపురం పట్టణానికి చెందిన డాక్టర్ ఎం.కే. శ్రీధర్, పద్మశ్రీ అవార్డు పురస్కారం అందుకోవడం హిందూపురం వాసిగా గర్వకారణంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో చారు కీర్తి ,మురళీధర్, దేవాంగం శంకరప్ప ,వెంకట రాముడు ,హెచ్.యం. ప్రశాంతి కళ్యాణి సత్యవతి ,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెలుగు యానిమేటర్లకు బయోమెట్రిక్ డివైజర్ పంపిణీ

- హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలో ఉన్న వెలుగు సంస్థలో పనిచేస్తున్న 270 మంది వివోఏ యాని మేటర్ లకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆధ్వర్యంలో బయోమెట్రిక్ డివైజ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో నమ్మకంగా పంపిణీ చేసిన బయోమెట్రిక్ డివైజ్ లను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని వి ఓ ఏ యానిమేటర్లకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగకార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వెలుగు అధికారులు, జడ్పిటిసి ఉమేష్, నరసింహ మూర్తి, మండల కన్వీనర్లు ఈరన్న, లక్ష్మీ నరసప్ప, కృష్ణమూర్తి, తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి , కుమార్ స్వామి, గణేష్, నాయకులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

## ఎయిడ్స్ వ్యాధి అవగాహన ప్రచార రథాన్ని ప్రారంభించిన డిఎంహెచ్ఓ

అనంతపురం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో రెండు నెలలపాటు నిర్వహించే ప్రచార కార్యక్రమం లో భాగంగా ఎల్ఈడి డిస్ప్లే కలిగిన ప్రచార వాహనాన్ని జిల్లాకు పంపటం జరిగింది. ఈ వాహనాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈబీ దేవి వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈ.బి. దేవి మాట్లాడుతూ ఈ వాహనాన్ని జన సమ్మర్ధ ప్రదేశాలలో నిలపాలని, హెచ్.ఐ.వి. ప్రభావిత ప్రాంతాలలో వినియోగించాలని తెలిపారు... జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ ఏపీ సాక్స్ అధికారుల ఆదేశాల మేరకు ఈ వాహనాన్ని రోజుకు 6-8 ప్రాంతాల్లో నిలిపి, హెచ్.ఐ.వి./ఎయిడ్స్, సుఖవ్యాధులు, కౌమార ఆరోగ్యం, మాదక ద్రవ్యాల దుర్వినియోగం తదితర అంశాల పట్ల అవగాహన కల్పించేందుకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించటం జరుగుతుందని, ఆ మేరకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో త్యాగరాజు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, సూపర్వైజర్ జివి. రమణ, సిబ్బంది మురళి, నారాయణ స్వామి, రమణ, ది నరేష్ బాబు, రమేష్ యాదవ్ పాల్గొన్నారు.



# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

**-తహసీల్దార్‌కార్యాలయానికి వెళ్లి బాధితుల సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని శ్రీరామ్ నిలదీత**



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంపై ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులు మండల పరిధిలోని భూ సమస్యల పరిష్కారం బాధితులు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. కొందరు వీఆర్‌ఓలు తహసీల్దార్ పేరు చెప్పి.. దాట వేస్తుండగా తహసీల్దార్ కార్యాలయంలో కూడా సరైన సమాధానం లేకపోవడంతో పలువురు బాధితులు శ్రీరామ్ వద్దకు వెళ్లారు. దీనిపై ఫోన్ ద్వారా సమస్య వివరించిన పట్టించుకోకపోవడంతో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న గ్రీవెన్స్ కు శ్రీరామ్ బాధితులతో కలిసి వెళ్లారు. తహసీల్దార్ వద్దకు వెళ్లిన బాధితుల ఆవేదనను వినిపించారు. కొన్ని ఉదాహరణలను కూడా చూపిస్తూ.. ఎందుకు వీటిని పరిష్కరించడం లేదన్నారు. సమాధానం దాట వేస్తున్న వీఆర్‌ఓలను కూడా అధికారులు పిలిపించారు. వారు ఒకరిపై ఒకరు చెప్పుకోవడంతో బాధితులు, శ్రీరామ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తాతల కాలం నుండి ఉన్న భూమిని ఇతరుల పేరు మీదకి మార్చడం.. ఆస్తులను తగ్గించడం లాంటివి చేశారన్నారు. అసలు తమ ప్రమేయం లేకుండా రికార్డులు ఎలా మారుస్తారని బాధితులు నిలదీశారు. దీనిపై తహసీల్దార్ అసలు పట్టించుకోవడం లేదని ఆయన ముందే చెప్పారు. శ్రీరామ్ మాట్లాడుతూ న్యాయమైన వాటిని కూడా పరిష్కరించడానికి నెలల తరబడి తిప్పడం సరైంది కాదని.. ఇక నుంచి ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ కుచి రాము , నాయకులు సాయి , నిడిగల్లు భూషణ్ అల్లే పక్కిరారెడ్డి, శ్రీనివాసరెడ్డి ,పక్కిరిగార్ల గణేష్ , రంగయ్య, ఎల్లప్పు ,భాస్కర్ గౌడ్, మురళి గౌడ్, పాపా నాయుడు ,మద్దినేని రమణ ,లక్ష్మి నారాయణ , శ్రీనివాసులు , జనార్ధన్ ,రవీంద్ర రెడ్డి , కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కౌకుంట్లలో ఉచిత వైద్య శిబిరం




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో జ్వరం, ఇతరత్రా వ్యాధుల బారిన పడిన బాధితులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన సూచించారు. సోమవారం పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్న కౌకుంట్లలో డాక్టర్ లక్ష్మీ చందన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ చందన మాట్లాడుతూ గ్రామంలో ఎవరికైనా ఎలాంటి ఆరోగ్య సమస్య ఎదురైనా సకాలంలో చికిత్స తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని గుర్తు చేశారు. ప్రజలు ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురైనా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి డాక్టర్లు సంప్రదించి వెంటనే అవసరమైన చికిత్స తీసుకోవాలన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు. వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అసంక్రమిత వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా సమాజాన్ని పట్టిపీడిస్తున్న మధుమేహం, అధిక రక్త పీడనం, స్త్రీలలో రొమ్ము, అండాశయం, గర్భసంచి క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. మగవారిలో నోటి, ఊపిరితిత్తులు, జీర్ణాశయం, చిన్న, పెద్దప్రేగు క్యాన్సర్ల విషయంలో ముందస్తు జాగ్రత్తలు అనుసరించాలని వివరించారు. క్యాన్సర్ లక్షణాలను గ్రామస్తులకు వివరించారు. కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అరుణకుమారి, ఎం.పి హెచ్.ఎస్ యుగంధర్, ఆరోగ్య సహాయకులు ప్రసాదరావు, ఏఎన్ఎం కళావతి, ఈశ్వరమ్మ, మహాదేవమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

**తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గతంలో వైకాపా ప్రభుత్వ నేతలు ప్రచార యావతో రేషన్ కార్డులు, పట్టాదారు పాసు పుస్తకంలో పార్టీ రంగులు, నాయకుల బొమ్మలు ముద్రించి వింత పోకడి ప్రదర్శించారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా నాయకులు రేగాటి నాగరాజు, మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప, జంగడి గోవిందు, కండక్టర్ తిమ్మప్ప తెలిపారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా అధ్యక్షతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటి వద్ద పంపిణీ చేస్తారని గుర్తు చేశారు. దీంతో డీలర్లు ఎలాంటి అక్రమాలకు పాల్పడేందుకు అవకాశం లేదని చెప్పారు తెదేపా నాయకులు రేగాటి నాగరాజు, మాజీ సర్పంచ్ గోవిందప్ప, జంగడి గోవిందు, కండక్టర్ తిమ్మప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో రకాల అమలు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను ప్రజలకు తెలిస్తేనే పార్టీ ప్రతిష్ట పెరుగుతుందని గుర్తు చేశారు. మండలంలో తెదేపాని ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపరిచే పరిస్థితులు తీసుకురావద్దని అధికారులకు, తెదేపా నాయకులు, కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శంకర్, తెదేపా నాయకులు ప్యారం కేశవానంద, ఇంద్రావతి మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, మారెన్న, వీఆర్వోలు, మండల డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## సారథ్యం సభ విజయవంతంలో

# జిఎం శేఖర్ కృషి అభినందనీయం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఇటీవల శ్రీ సత్య సాయి జిల్లాలో బీజేపీ రాష్ట్ర రథసారధి పివిఎన్ మాధవ్ సారథ్యం సభను శ్రీ సత్య సాయి జిల్లా బీజేపీ అధ్యక్షులు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో విజయవంతం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సారథ్యం ముగింపు సభలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలో రాష్ట్ర రథసారధి పివిఎన్ మాధవ్ సారథ్యం సభను విజయవంతంగా నిర్వహించినందుకు అభినందిస్తూ ఈ సభకు ముఖ్య అతిథి గా విచ్చేసిన జాతీయ భారతీయ జనతా పార్టీ సహ సంఘటనా మంత్రి సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ కి మొమెంటో అందజేశారు. అలాగే జీఎం శేఖర్ క్రమశిక్షణతో పార్టీ విధేయుడిగా చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**ఏవో కు వినతి పత్రాన్ని అందజేసిన సచివాలయ ఉద్యోగులు...**



**రామగిరి మేజర్ న్యూస్** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్క రించాలని రామ గిరి మండల కేంద్రం లోని సచివాలయ ఉద్యోగు లు పేర్కొన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఏవో వరదరాజు ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవ సమస్యకు కారణమవుతున్న మనమిత్ర డోర్ టు డోర్ కార్యక్రమాన్ని బహిష్కరణ కోరడానికి విన్నపం అని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపుమేరకు గ్రామ సచివాలయ ఉద్యోగులకు ఈనెల 5వ తేదీన అధికారికంగా విడుదల చేసిన ఆదేశాలకు సంప్రదించి ఆవేదన వ్యక్తం చేస్తూ మనమిత్ర డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ వెదురు నిర్వహించడానికి క్లస్టర్ మ్యాపింగ్ చేయడానికి ఆదేశాలు రావడం గురించి ఆవేదన వ్యక్తం చేస్తున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు. సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలంలోని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

# మంత్రి ధర్మవరం పర్యటన రద్దు

**రాష్ట్ర అధికార కార్యక్రమాల్లో బిజీ షెడ్యూల్ వల్లే**

**-హరీష్ బాబు**



**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ మంగళవారం చేపట్టిన ధర్మవరం పర్యటన కార్యక్రమం రద్దు అయినట్లు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మంగళవారం జరగబోయే కలెక్టర్ల కాన్ఫరెన్స్ మరియు ఇతర ముఖ్యమైన అధికారిక కార్యక్రమాల వలన మంత్రివర్యుల షెడ్యూల్ లో మార్పులు చోటుచేసుకున్నాయని ఆయన చెప్పారు. ఈ కారణంగా మంత్రి ధర్మవరం పర్యటన రద్దయిందని వివరించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు వారి అభివృద్ధి కోసం మంత్రి సత్య కుమార్ యాదవ్ మంగళవారం జరగాల్సిన జన్మదిన వేడుకలను సైతం పక్కన పెట్టడం ప్రజలపై ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ధర్మవరం ప్రజల పట్ల మంత్రివర్యులు ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని, త్వరలోనే మరో తేదీని ఖరారు చేసి ధర్మవరం పర్యటన నిర్వహించనున్నారని హరీష్ బాబు తెలిపారు.

## వీధిలైట్లు లేక పాత

# ఎస్సీ కాలనీలో చీడపురుగుల కలకలం

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని పాత ఎస్సీ కాలనీ ఆర్డిటి స్కూల్ దగ్గర వీధిలైట్లు లేక రాత్రిపూట అనేక చీడపురుగులకు గురవుతున్న కాలనీవాసులును గుర్తించి చెట్లను తొలగించి రోడ్లకు ఇరువైపులా ముళ్ళపొదలు పెరిగి ఇబ్బందులకు గురవుతున్న పాత ఎస్సీ కాలనీవాసులును గుర్తించి సంబంధిత అధికారులు వీధిలైట్లు ఏర్పాటు చేసి, ఆ కాలనీకి సరిగా రోడ్డు కూడా లేకపోవడం వల్ల రోడ్లు వేయాలని రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్ల పదులను తొలగించాలని కాలనీవాసులు వి జై రాములు, వి నరసింహమూర్తి, శివయ్య, రాంబాబు, కిష్టప్ప, నరసింహులు తదితరులు మీడియాకు తెలియజేశారు.






# యూరియా అంటేనే రైతులలో వణుకు

## ఉదయం 3గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఎండలో పడి గాపులు

## ఉదయం నుండి సాయంకాలం వరకు నిలబడ్డ ఒక బస్తా కూడా నమ్మకం లేదు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రేయింపగళ్ళు మట్టిలోనే కష్టపడి పండిస్తున్న రైతులు యూరియా అంటేనే నడుములో వణుకు పుడుతుంది. ఉదయం మూడు గంటల నుండి యూరియా పంపిణీ చేసే బ్యాంకుల వద్దకు రైతులు తమ పాస పుస్తకాలను రోడ్డుపై లైన్లో పెట్టి సాయంత్రం 5 గంటల వరకు తిండి తిప్పలు లేక నిలబడిన కొందరికి మాత్రమే దక్కింది ఒక యూరియా బస్తా మాత్రమే మిగిలిన వారు నిరాశతో వెలుతిరిగిన సంఘటన కనేకల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. అసలు ఎందుకు ఈ ఏడాది యూరియాకు ఇంత ఇబ్బందులు తలెత్తాయి భూములు ఏమన్నా పెరిగాయా వరిమాగాన్ని ఏమన్నా ఎక్కువ పండించారా అనే అంచనాలు అధికారులు వేయలేకపోయారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా ఏడాది ఎవరో కావాలనే చేస్తున్న కుట్రల తలపిస్తుంది ఈ యూరియా పంపిణీ. ప్రభుత్వాలు చూస్తే యూరియాకు కొరితే లేదని మెట్రిక్ టన్నులు పంపిణీ చేస్తున్నామని చెబుతూ ఉంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఒక యూరియా బస్తా కోసం పనులు మానుకుని రోజంతా బ్యాంకుల ముందే వరుసలో నిలబడి రైతుల దీనస్థితిని చూస్తే రోడ్డుపై వెళ్తున్న ప్రతి ఒక్కరూ మనసు చెల్లించింది. రైతే రాజు మనందరికీ అన్నం పెట్టే రైతన్నకు మనమిచ్చే గౌరవం ఇదేనా అని మనం ప్రశ్నించుకోవాలి. ఎటు పోతున్నాయి ఏరియా బస్తాలు ఎవరు ఏ కుట్రలు చేస్తున్నారు ఎందుకలా ఈ ఏడాది యూరియా పంపిణీ వ్యవస్థలో ఇంత గందరగోళం తలెత్తింది దీనిపై ప్రభుత్వము ఒకసారి ఆలోచించాలి. సోమవారం ఉదయం మూడు గంటల నుండి ఆదర్శభా ఆర్తి సొసైటీ మరియు రూరల్ బ్యాంకు వద్ద రైతులు మహిళా రైతుల సైతం వరుసలో తమ పాస పుస్తకాలను రోడ్డుపై పెట్టి యూరియా బస్తాల కోసం దేహి దేహి అంటూ వారి దీన స్థితిని చూస్తే ప్రతి ఒక్కరికి పాపం అనిపిస్తుంది. ఏడాదికి లేని ఈ సమస్య ఏడాది ఎందుకు వచ్చింది మండలానికి కావలసిన యూరియా ఎస్టిమేషన్ వేయడంలో అధికారులు విఫలం చెందారా లేక యూరియా ఏమవుతున్నట్లు బహిర్గతం చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం అధికారులపై ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా ప్రతినిధి స్పందించి మనందరికీ మూడు పూటలా అన్నం పెట్టే రైతన్నల బాధను అర్థం చేసుకొని యూరియా సక్రమంగా పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది లేకపోతే మునుముందు ఇలాగే జరిగితే రైతు అనే వాడే కనుమరుగ కాక తప్పదు.




## సేవ్ ఆర్డిటి ఉద్యమానికి తరలివెళ్లిన బెలుగుప్ప ప్రజలు


**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అనంతపురంలో సేవ్ ఆర్డిటి ఉద్యమ కార్యక్రమానికి బెలుగుప్ప అంబేద్కర్ కాలనీ, ఎస్సీ కాలనీ ప్రజలు సోమవారం తరలి వెళ్లారు. అనంతరం ఎస్సీ కాలనీవాసులు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ నుంచి మేము సంక్షేమ పథకాలు పొందామని అంతేగాక విద్యార్థులకు చదువుకునేందుకు ఆర్థిక సహాయం చేసి, ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేసి మాకు, ఆ పిల్లలకు ఆర్థికంగా సాయం చేసిన ఆర్డిటి సంస్థ ఉండాలని, కృత నిశ్చయంతో కాలనీలోని మహిళలు, యువకులు ఐచర్ వాహనంలో అనంతపురం పట్టణానికి తరలి వెళ్లి కలెక్టర్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలో షాప్ నెంబరు 42నందు రైస్ కార్డులకు సంబంధించి లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ కార్డులు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ బ్రహ్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని అలా చేయని యెడల ఫిర్యాదు చేయాలని లబ్ధిదారులకు సూచించారు. స్మార్ట్ కార్డులు పంపిణీ తో నూతన ఒరువడలతో రేషన్ పంపిణీ వ్యవస్థలో ఈ ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విశ్వనాథ్, ఆర్ ఐ సందీప్, వీఆర్వో లు పవన్ కుమార్, రుద్రప్ప, అంజలీ, తెదేపా మండల కన్వీనర్ లాలెప్ప, సొసైటీ అధ్యక్షుడు రైస్ మిల్ చంద్ర చెరువు అధ్యక్షుడు బి.టి. రమేష్, మార్కెట్ యార్డు డైరెక్టర్ చాంద్ బాషా, టౌన్ అధ్యక్షులు అనిల్ చౌదరి, ముజ్జు తిప్పేస్వామి, నాగరాజు, సీనియర్ నాయకులు నాగభూషణం, డీలర్, కార్డుదారులు పాల్గొన్నారు.






# బెలుగుప్ప గ్రామంలో కొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ

## పాల్గొన్న అధికారులు, నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా నందు గతములో రేషను కార్డుదారులకు పంపిణీ చేయబడిన రేషను కార్డుల స్థానములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రొత్తగా స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ కార్యక్రమం అధికారులు, టిడిపి నాయకులు పాల్గొని తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. అనంతరం అధికారులు నాయకులు మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏటిఎం కార్డు పరిమాణంలో కార్డు ముందు వైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, కుటుంబ పెద్ద చిత్రం, చౌక ధరల దుకాణం సంఖ్య, క్యూఆర్ కోడ్ వంటి సెక్యూరిటీ ఫీచర్స్ తో కొత్త స్మార్ట్ రైస్ కార్డులను రూపొందించడమైనది. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే, కుటుంబానికి సంబందించి తీసుకునే సరుకుల వివరాలన్నీ కనిపించేలా కార్డును రూపొందించడమైనది తెలిపారు. మండల వ్యాప్తంగా అర్హులైన 12,862 రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రైస్ కార్డుల పంపిణి సెప్టెంబర్ నెల 15వ తేది నుండి పంపిణి చెయ్యు కార్యక్రమంలో భాగంగా సోమవారం బెలుగుప్ప గ్రామంలో ప్రారంభించడమైనది. క్యూఆర్ కోడ్ కలిగిన ఈ స్మార్ట్ రైస్ కార్డులను చౌక ధరల దుకాణాలకు మ్యాపింగ్ చేసిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయబడును. అందులో భాగంగా బెలుగుప్ప, తండాకి 2,150స్మార్ట్ కార్డులు వచ్చాయని, వాటిని తహసిల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీలు కంచరాముడు, లక్ష్మీబాయి లబ్ధిదారులకు పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రావణి, టిడిపి నాయకులు ధనుంజయ రెడ్డి స్టోర్ డీలర్లు, శివయ్య, చంద్రనాయక్, శివ ప్రసాద్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పామిడిలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పామిడి పట్టణం నెహ్రూ కాలనీ నందు స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజనరితో ఆలోచించి స్మార్ట్ రైస్ కార్డులను ప్రవేశ పెట్టడం జరిగిందని ఇంతకుముందు గవర్నమెంట్ లో ఒకాయన బొమ్మ ఉండేదని ఇప్పుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హుల ఫోటో తప్ప ఇంకెవరి ఫోటో కూడా రైస్ కార్డ్ మీద ఉండకూడదని ఒక మంచి సంకల్పంతో ఈ స్మార్ట్ కారులను ప్రవేశ పెట్టడం జరిగిందని, ముందుచూపు ఉన్న నాయకుడి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని, మొన్ననే సూపర్ సిక్స్ లో ఇచ్చిన పథకాలన్నిటిని ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చి నారా చంద్రబాబునాయుడు సత్తా ఏంటో మరోసారి నిరూపించారని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్రిమల ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాస్ రెడ్డి, జింకల సంజీవ, గౌస్ పీరా, బొమ్మ మోహన్, ఓబుళపురం వెంకటేష్, ధనుంజయ, కరూర్ శివ శంకర్, భాస్కర్ నాయుడు, రాజేష్ నాయక్, వడ్డే ఆనంద్ బాబు, రమణ, అప్పన్న గారి కుమార్, పామిడి పట్టణ అధికార యంత్రాంగం, పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మిషన్ బోల్తా మహిళ మృతి... నలుగురికి గాయాలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల పరిధిలోని గరుడ చేడు మీండ్లపల్లి మధ్యలో వేరుశెనగ కాయల మిషన్ బోల్తా కొట్టడంతో గౌరమ్మ అనే ఆమె అక్కడికక్కడే మృతి చెందిందని నలుగురు గాయాలపాలయ్యారని ఎస్ఐ నాగమధు తెలిపారు. వెంటనే వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రభుత్వాసుపత్రి నందు డాక్టర్ షరీఫ్ చంద్రశేఖర్ వారిని పరీక్షించి ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి రేఫర్ చేశారు. ఇద్దరినీ కనేకల్ హాస్పిటల్ లోనే అడ్మిట్ చేయించుకుని ట్రీట్మెంట్ ఇచ్చారు. వివరాల్లోకి వెళితే కూలి నిమిత్తం వేరుశనగ కాయలు మిషన్ కూలికి వచ్చేవారిని ఐదు మంది ప్రతిరోజూ వేరుశనగకాయల మిషన్ వెనకాల కూర్చొని కూలిని పనులకు వెళ్లేవారు. గరుడచేడు దారిలో వంక దగ్గర మిషన్ అదుపుతప్పి కిందికి పడడంతో ఈ సంఘటన జరిగిందని ఎస్ఐ నాగమధు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన గ్రామస్తులు, ఉపాధ్యాయులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలగల వంక ఉన్నత పాఠశాల నందు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న హెచ్ఎం రఘురాం, సూరిబాబు, యు శ్రీనివాసులను గ్రామ ప్రజలు, తోటి ఉపాధ్యాయులు, బెలుగుప్ప యుటిఎఫ్ శాఖ సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత నిర్వహించగా, ఎస్ఎంసి చైర్మన్ అశోక్, వైసిపి నాయకులు సుదర్శన్ రెడ్డి, గోపాల్, టిడిపి నాయకులు నారాయణస్వామి, డీలర్ హనుమంతరాయుడు, యుటిఎఫ్ నాయకులు శ్యాంసుందర్, డి వెంకటేశులు, పాఠశాల సిబ్బంది రజిని, వనిత, వెంకట్రాంరెడ్డి, గంగాధర్ రెడ్డి, శంకర్ రెడ్డి, చిత్తప్ప, వెంకటేష్ నాయక్ మరియు గ్రామ ప్రజలు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నేత్రదానం గురించి అవగాహన సదస్సు





**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండలంలోని ముప్పలకుంట గ్రామంలో చాపిరి అక్కమ్మ (95) వృద్యాప్య సమస్యలతో మరణించగా వారి మనవళ్లు జగదీశ్, జనార్ధన్, హరికృష్ణ, మల్లికార్జున, బ్రహ్మయ్యలు అవయవదానంపై అవగాహనతో మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తి తో రెడ్ క్రాస్ సంస్థ ను సంప్రదించి సోమవారం ముప్పలకుంట గ్రామంలో వారి నివాసం వద్ద నేత్రధానం చేయడం జరిగింది. అందులో భాగంగా రెడ్ క్రాస్ ప్రతినిధులు వారిని అభినందిస్తూ గ్రామస్తులకు అవయవ దానం పై అవగాహన కల్పించారు.

## సేవ్ ఆర్డిటి కోసం కదం తొక్కిన ప్రజలు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరం లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఆర్డిటిసంస్థ పరిరక్షణ కోసం ఎఫ్ సి ఆర్ రెన్యువల్ చేయాలని తలపెట్టిన మహాధర్నా కు కుందుర్పి, శెట్టూరు, కంబదూర్, బ్రహ్మసముద్రం మండల నలుమూలల నుండి స్వచ్ఛందంగా, ఎవరికివారు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్ళి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు కనువిప్పు కలిగేలా ప్రజా ఉద్యమం లో పాల్గొని తమ గళాన్ని వినిపించిన ప్రతి లబ్ధిదారుడికి, ప్రతి అభ్యుదయ వాది కి చేతులు జోడించి, నమస్కరిస్తూ పార్టీలు కాతీతంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ వర్గీయులు అందరు కలసి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విన్సెంట్ ఫెర్రర్ ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ వారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో కళ్యాణదుర్గం వైసీపీ నాయకులు బిక్కి హరి, లాయర్ అలెగ్జాండర్, టైలర్ శీన బాలకృష్ణ, షేక్షావలి, వడ్డే రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను 15వ వార్డు నందు మాజీ మున్సిపల్ చైర్మన్ బిక్కి రామలక్ష్మి, గోవిందప్ప ఆధ్వర్యంలో వార్డు ప్రజలకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సూగేపల్లి నరేష్, తలారి రమేష్, పూజారి నరేష్, బసవరాజు, డీలర్ మోహన్, ఆర్ పి సంధ్య, సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కుందుర్పిలో స్మార్ట్ కార్డులు పంపిణీ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం మండలంలో తహసిల్దార్ ఓబులేష్ ప్రారంభించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఓబులేష్, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. తహసిల్దార్ ఓబులేష్ మాట్లాడుతూ మండలంలో 17154 స్మార్ట్ కార్డులు మంజూరు అయ్యాయని వీటిని సచివాలయ సిబ్బంది, సంబంధిత రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ ఇంటింటికి వెళ్లి బయోమెట్రిక్, ఐస్కాన్ లేదా మొబైల్ ఓటిపి ద్వారా వారికి కచ్చితంగా స్మార్ట్ కార్డులను అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## యూరియా అక్రమ అమ్మకాలను నియంత్రించాలి

### ఏపీ రైతు సంఘం డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా వేల ఎకరాల్లో వరి పంట సాగైందని, రైతులకు అవసరమైన యూరియా అందించడంలో వ్యవసాయ శాఖ ఘోరంగా వైఫల్యం చెందిందని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి , కౌలు రైతు సంఘం నాయకులు పెద్ద ముష్టూరు వెంకటేశులు మండిపడ్డారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతులకు అవసరమైన యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ రైతు సంఘం నాయకులు ఆందోళన చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సంబంధిత వినతి పత్రాన్ని ఏవో రామకృష్ణుడు కి అందజేశారు. గ్రామంలో ప్రతి రైతు సేవా కేంద్రం ద్వారా రైతుకు అవసరమైన యూరియా పంపిణీ చేయాలని కోరారు. ఎరువుల దుకాణాల యజమానులు యూరియా కొరత సృష్టించి అక్రమ మార్గాల్లో యూరియా విక్రయాలు జరుగుతున్నా వ్యవసాయ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీశారు. ఇతర ఎరువులు తీసుకుంటేనే దుకాణదారులు యూరియా ఇస్తున్నారని ఏవో దృష్టికి తీసుకెళ్లారు. యూరియా కొరత సృష్టించి , అదే యూరియాను బహిరంగ మార్కెట్లో రూ.400ల నుంచి రూ.450ల వరకు అమ్ముతున్న వ్యవసాయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. గ్రామాల్లో ప్రతిచోట మద్యం దొరుకుతుందేమో కానీ పంటల సాగుకు అవసరమైన యూరియా మాత్రం రైతులకు అందడం లేదని, ప్రభుత్వానికి రైతుల మీద ఎంత చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్థమవుతుందని వాపోయారు. ఇప్పటికైనా ప్రతి గ్రామంలో రైతుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మురళి, వీరాంజనేయులు, సిద్ధప్ప, సుంకన్న, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

## ఇష్టరాజ్యంగా ఆర్ఎంపీల వైద్యం...

### గాల్లో కలిసిపోతున్న పేదల ప్రాణాలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆర్ఎంపీ వ్యవస్థ పట్టణాలలో పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయని ప్రజా ఆరోగ్య దోపిడీ నిరోధక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జన విజ్ఞానవేదిక స్వచ్ఛంద సేవ సంస్థ రాష్ట్ర కార్యదర్శి ఎస్ హరిప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యవస్థకు స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్నటువంటి నరసాపురం ఆర్ఎంపీ డాక్టర్లకు అధ్యక్షుడు జాఫర్ అనే వ్యక్తి నిర్వాహకంలో ఏదేచ్ఛగా ఆర్ఎంపీలు ఇష్టరాజ్యంగా వైద్యం అందిస్తూ పేదల రోగాలు కేరాఫ్ అడ్రస్ గా మారారు. డి ఎం అండ్ హెచ్ ఓ, డ్రగ్ ఇన్స్పెక్టర్, స్టేట్ ఆర్.ఎం.పి యూనియన్లకు, అనేకమందికి డబ్బులు ఇవ్వాలంటూ ఆర్ఎంపి ల వేల రూపాయలు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని పలువురు ఆర్ఎంపి డాక్టర్లు ఆరోపిస్తున్నాడు. ఆర్ఎంపి యూనియన్ అధ్యక్షుడికి ఎలాంటి విద్యార్హత లేకపోయినా స్టెతస్కోప్, బీపీ మిషన్ వాడడంతో పాటు అతని అసిస్టెంట్ తో చిన్నపిల్లలు నుండి వృద్ధుల వరకు సెలైన్ బాటిల్ ఎక్కిస్తున్నారు. నన్ను ఎవరు ఏం చేసుకోలేరు అనే ధీమాతో ఎవరిస్తున్నాడు. ఇతను డీఎంహెచ్వో ప్రథమ చికిత్స తప్ప ఎలాంటివి చేయకూడదని చెప్పినప్పటికీ నాకు రాజకీయ పలకబడి ఉందంటూ ఆర్ఎంపీలు ఎటువంటి కేసులలో ఇరుక్కున్న విడిపించే సత్తా నాకు ఉందంటూ వారందరితో వసూళ్లకు పాల్పడుతు ఇలా పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంబిబిఎస్ డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వలన, వారిని ఆశ్రయించిన వారికి గంటలకు కొద్దిగా వేచి చూడడం, కన్సల్టింగ్ ఫీజు 200 పైగా ఉండడం వలన సాధారణ జ్వరం ఉన్న నానా పరీక్షలు జరిపి వేల రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఆర్ఎంపీల చేయి దాటిన తర్వాత మాత్రమే అర్హత గల డాక్టర్ దగ్గరికి వస్తున్నారు. అక్కడ కూడా లాస్ట్ డేస్ లో ఉన్న పరిస్థితుల్లో వారి దగ్గర నుండి డబ్బులు లాగడానికి ప్రయత్నిస్తూనే తప్ప రోగ పీడతల పట్ల బాధ్యతగా వ్యవహరించడం లేదు. ఎంబిబిఎస్ డాక్టర్లు వీరి దగ్గర చూపించుకోవడానికి సాధారణ జరం వచ్చినప్పటికీ నానా రకాల టెస్టులు నిర్వహించి 3000 నుండి 5000 వరకు వసూలు చేస్తున్నారు. చిన్నపిల్లల డాక్టర్లు ప్రాణాలు పోగొట్టుకున్నట్టు కున్న సందర్భాల్లో స్థానిక నాయకులు కలగజేసుకోవడంతో నష్ట పరిహారం ఇప్పించారు తప్ప ఆయా ఆస్పత్రిల పై చర్యలు తీసుకోలేదన్నారు.

## జిల్లా అధికార ప్రతినిధికి సన్మానం చేసిన వైకాపా నాయకులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నామాల బేబీ ప్రియాంక ని నియమిం చబడిన సందర్భంగా సోమవారం కళ్యాణదుర్గం వైకాపా నాయకులు నామాల బేబీ ప్రియాంకకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బి.క్కీహరి, షేక్షావలి, టైలర్ శీను, వాల్మీకి బాలు, వడ్డే బొమ్మలింగా తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ బాలకిషన్ ఆధ్వర్యంలో కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల కేంద్రం లోని 4వ వార్డ్ ప్రభుత్వ చౌక ధాన్యపు దుకాణం నందు సోమవారం తహసిల్దార్ బాలకిషన్, మండల నాయకులు కలిసి కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ చేశారు. అనంతరం తహసిల్దార్ బాలకిషన్ మాట్లాడుతూ ఏటీఎం కార్డు మాదిరిగా రేషన్ కార్డ్ ప్రభుత్వం అందించింది ఇందులోనే కుటుంబ వివరాలన్నీ ఉంటాయన్నారు. ఈ కార్డ్ లో క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మన మొబైల్లో మన కుటుంబ వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఈ స్మార్ట్ కార్డు ద్వారా ప్రభుత్వం ముందు ముందు మరింత సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్డిటి రాజశేఖర్, తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీపీ, లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్, గాజుల శ్రీరాములు, మాజీ ఉప సర్పంచ్, షఫీ, మారుతి కాన్వెంట్ సురేంద్ర, మండల కన్వీనర్ శివన్న. మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు, రఫీ, డీలర్లు, సీన, చంద్రశేఖర్, హరి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**గుత్తి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోమవారం పంపిణీ చేశారు. పట్టణంలోని అనంతపురం రోడ్డు నందు గల సీతార పంక్షన్ హాల్ లో తహసీల్దార్ పుణ్యవతి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి జిల్లా అద్యక్షుడు వేంకటశివుడు యాదవ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 24.963 రేషన్ కార్డులు ఉండగా, 24810 స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చినట్లు, కార్డులను సచివాలయం సిబ్బంది ద్వారా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, మార్కెట్ యార్డు చైర్మన్ సూర్య ప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, నూర్బాష, కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బర్ధివలి, రాజా, డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ, ఆర్ఐ హనుమన్ ప్రసాద్, వీఆర్వోలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పచ్చని చెట్లు తొలగింపుపై మండిపడుతున్న నాయకులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని గోపేపల్లి గ్రామంలో నూతనంగా విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ లైన్లు ఏర్పాటు కోసం పచ్చని చెట్లు తొలగించి పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని గ్రామా నికి చెందిన ముక్కా పురం జగన్మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశా రు. ఎన్నో ఏళ్లుగా పెంచిన రావి చెట్టు, ఇతర వృక్షాలను విద్యుత్ శాఖ కాంట్రా క్టర్ పంపిన ఇబ్బంది తొలగించడం బాధాక రమన్నారు. పచ్చని చెట్లు తొలగిస్తే పర్యావరణం దెబ్బ తిట్టిందన్నారు. ఎటువంటి అను మతులు లేకుండా పచ్చని చెట్లు తొలగించడం భావ్యం కాదని, పచ్చని చెట్లు తొలగించిన విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఇదే విషయంపై అట వీశాఖ అధికారులు తెలియజేసిన చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా టిసి దియా జన్మదిన వేడుకలు...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ అన్న టిసి వంశీ కుమార్తె జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆజాద్ నగర్ లో ఉన్న ఆదరణ సేవా హోమ్ లో దియా నానమ్మ టిసి నీరజ ఆధ్వర్యంలో పిల్లల నడుమ వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు. అలాగే హోమ్ లో ఉన్న పిల్లల కోసం బిస్కెట్లు, స్వీట్లు, కోడిగుడ్లు అరటి పండ్లు అందించారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళులు



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా సోమవారం పిఆర్‌డి ఇఇ యం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఆయనను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని పి.ఆర్.డి.ఇ.ఇ యం. వెంకటేశులు ఇంజనీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఇలు బి.నాగన్న, విశ్వనాథ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గుత్తేదారులు, కార్యాలయ సిబ్బంది సిబ్గత్‌ఉల్లా, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రం లో సోమవారం ఇన్చార్జ్ తాసిల్దారు మహబూబ్ బాషా స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సచివాల య ఉద్యోగుల ద్వారా ఇలాంటి ఇబ్బందులు లేకుండా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తాసిల్దార్ మహబూబ్బా షా సిఎస్ డి టి శాంతి కుమారి విఆర్ఓ రమేష్ స్వామి కూడేరు నాయకులు జయప్రకాష్ గౌడ్ బాట వెంకటేష్ సన్నేరప్ప నారాయణ స్వామి బొమ్మయ్య బొమ్మలేని చంద్ర గొల్ల వెంకటేష్ గ్యాస్ శివ డీలర్ శివప్రసాద్ నాయక్ డీలర్ ఎర్రిస్వామి పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్‌పై ఎస్వీ కళాశాల విద్యార్థులకు శిక్షణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థినిలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే తమ లక్ష్యం అని యస్వీ డిగ్రీ అండ్ పిజి కళాశాల విద్యాసంస్థ వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి అన్నారు. సోమవారం యస్వీ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో నాంది ఫౌండేషన్, మహేంద్ర ప్రైడ్ క్లాస్రూమ్ వారి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ సెప్టెంబర్ 15 నుండి సెప్టెంబర్ 20 వ తేదీ వరకు యస్వీ డిగ్రీ అండ్ పిజి కళాశాల నందు ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను ఫైనల్ ఇయర్ విద్యార్థినిలకు ప్రారంభించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం లో ఫైనల్ ఇయర్ విద్యార్థినిలు 80 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నరు. చివరి రోజు స్కిల్ ప్రోగ్రాం నందు శిక్షణ పొందిన విద్యార్థినిలకు నాంది ఫౌండేషన్ వారు ట్రైనింగ్ సర్టిఫికెట్స్ అందజేస్తా మన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినిలు డిగ్రీ అయిపోయిన తర్వాత మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు సాధించుటకు మరియు కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్ లో మంచి ర్యాంకులు సాధించుటకు ఈ శిక్షణ దోహదపడుతుందని తెలిపారు. మల్టీ నేషనల్ కంపెనీలకు కావలసిన స్కిల్స్ ను విద్యార్థులకు అందజేయడం ద్వారా విద్యార్థినిలు స్టేజ్ ఫియర్ కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రజెంటేషన్ స్కిల్స్ రీజనింగ్ ఆప్టిట్యూడ్స్ నందు నైపుణ్యం సాధించగలరని , ఈ స్కిల్స్ ద్వారా డిగ్రీ అయిపోయిన వెంటనే మల్టీ నేషనల్ కంపెనీల యందు ఉద్యోగాలు సాధించుటకు ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.ఎ.వి. ప్రసాద్, ఏఓ.శ్రీనాథ్, ప్లేస్మెంట్ ఆఫీసర్ యస్.సాయిరాం నాంది ఫౌండేషన్ సిబ్బంది వై.హరికు మార్, వై.శ్రీనివాసులు, కళాశాల , అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలి

### – నియోజకవర్గ వైయస్సార్సీపి యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి



మడకశిర, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే నిలుపుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేయడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున సిద్ధంగా ఉన్నామని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీలు ఆరోగ్యశ్రీని ప్రైవేటైజ్ చేయాలని ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం మంత్రులంతా మీడియా ముందు మాట్లాడే విధానం చూస్తే పండుగల్లో మెగా సేల్ ను తలపిస్తుందని ఆయన తెలిపారు. అమరావతి భవనాలు మీకు నచ్చినట్లు కట్టుకోవడానికి లక్ష కోట్లు అప్పులు చేస్తారు కానీ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు మెడికల్ కాలేజీలు ఆసుపత్రులు కట్టడానికి మీ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా అని ఆయన ప్రశ్నించారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఐదేళ్ల పాలనలో మెడికల్ కాలేజీలు 4 పూర్తిగా నిర్మించారని, గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 17 మెడికల్ కళాశాలలు మొదలుపెట్టి 5 పూర్తి చేశారని ఆయన గుర్తు చేశా.రు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆగిపోయిన మెడికల్ కాలేజీ లను పున ప్రారంభించి పూర్తి చేసేది పోయి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడడం నిందురంగా ఉందన్నారు. విద్య వైద్యం రాష్ట్రంలో పేద ప్రజలకు ఎంత అవసరమో తెలుసుకొని మరి జగన్మోహన్ రెడ్డి చేసిన సేవలను దేశమంతా కూడా మాట్లాడుకుంటున్నారు. మెడికల్ కాలేజీలు ఎలా నిర్వహిస్తారో కనీసం పరిజ్ఞానం లేని మంత్రులు ఎలా మాట్లాడతారని ఆయన ప్రశ్నించారు. మంగళగిరిలో ఉన్న ఎయిమ్స్ కూడా సిద్దార్థ మెడికల్ కాలేజీలో రెంట్ బిల్డింగ్ లో ప్రాంభమై పూర్తిస్థాయిగా ఏర్పాటు కావడానికి 9ఏళ్లు పట్టిందని. హోంమంత్రి అనిత నియోజకవర్గంలో యూరియా దొరక్క రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలాంటి దౌర్భాగ్యమైన పాలన చేస్తున్నందుకు సిగ్గుండాలి చూసుకోవాల్సింది మీరు కానీ వైయస్ జగన్ కాదు. సెల్ఫీలు దిగుతూ బేస్మెంట్లు వరకే పనులు పూర్తి చేశారంటూ అబద్ధపు మాటలు చెబుతూ సెల్ఫీ వీడియోలు ఫోటోలు పంపుతున్నారని కానీ వాస్తవంగా అక్కడికి వెళ్లి చూస్తే అర్థమవుతుంది పెనుగొండ ప్రజలకు తెలుసు ఈ జిల్లా వాసులకు కూడా ప్రతి ఒక్కరికి తెలుసు జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో మెడికల్ కాలేజీలు ఎంతవరకు పూర్తి చేశారన్నది ఒకసారి మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపకపోతే పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేయడానికి ముందుకు వెళ్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున తెలియజేస్తున్నామన్నారు.

### పవన్ కళ్యాణ్‌కు ప్రజలు ఓట్లేసింది.. స్పెషల్ ఫ్లైట్లు ఎక్కి తిరగడానికా?

పవన్ కళ్యాణ్ ఎలక్షన్లకు ముందు మాట్లాడిన మాటలు ఇప్పుడు నీ దూకుడు ఎక్కడికి వెళ్లాయన్నారు. ఇప్పుడు ఎక్కడికి వెళ్ళారు పవన్ కళ్యాణ్ గద్దనెక్కడానికి మీరు చేసిన మోసాలు ప్రజలు కూడా గమనిస్తున్నారు వచ్చే ఎన్నికల్లో ప్రజలు మీకు మీ కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### – ఏపీటీఎఫ్ యూనియన్ నాయకుల డిమాండ్




మడకశిర,మేజర్ న్యూస్: రాష్ట్ర ఏపీటీఎఫ్ సంఘం పిలుపు మేరకు.నిరసన వారంలో భాగంగా ఐదవ రోజు సోమవారం స్థానిక పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కు ఉపాధ్యాయులు వృత్తిరీత్యా ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కొనంకి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి లతారామకృష్ణ, జిల్లా కార్యదర్శి అంజన మూర్తి, స్టేట్ కౌన్సిలర్ గవ్వల రామకృష్ణ.. జిల్లా వైస్ ప్రెసిడెంట్ య%శి%జేరప్ప, శ్యాం సుందర్.మండల అధ్యక్షులు సిద్దార్థ, ప్రధానకార్యదర్శి రవి ప్రసాద్ లు మాట్లాడుతూ..ఉపాధ్యాయ ఉద్యోగులకు బకాయి ఉన్న 4 డి ఎ.లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ని అమలు చేయాలని అదేవిధంగా ఉపాధ్యాయ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు., విద్యార్థుల చదువులకు ఆటంకమైన..ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన అన్ని రకాల యాప్ లను,అసెస్మెంట్ బుక్ లెట్లను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలన్నారు...ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఉపాధ్యాయ ,ఉద్యోగుల సమస్యలపై ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు .రఘునందన్ రావు, పుష్పలత, రమాదేవి, రంగలక్ష్మి, రామలక్ష్మి,భాగ్యలక్ష్మి, మోహన్, రాఘవేంద్ర, మోహన్, బాలమురళి ,ఆదినారాయణ,రాఘవేంద్ర, బాలరాజు, హరీష్ రావు ,షేక్షవలి, హరీష్, పరందా ములు, మురళి,తదితరులు పాల్గొన్నారు.



## వాహన మిత్ర పథకంలో ఒక్క లబ్ధిదారుడు నష్టపోకుండా చూడండి..

### - మున్సిపల్ చైర్మన్ జేసీ

తాడిపత్రి, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న వాహన మిత్ర పథకంలో ఏ ఒక్క లబ్ధిదారుడు నష్టపోకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, ఎం.వి.ఐ-1 రాజగోపాల్ లు కలిసి వాహన మిత్ర పథకం దరఖాస్తులు, ఎలా చేసుకోవాలో, అర్హులు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు దసరా పండుగ పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన రేడియం జాకెట్లు, బ్లౌజులు, హెల్మెట్లు,చెట్లు కటింగ్ మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 17న విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం ను ఈనెల 17న ఉదయం 10:30 గంటలకు నగరంలోని పాతూరు లోని రాణి నగర్ లో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నిర్వహిస్తున్నట్టు ఆ శాఖ జిల్లా డిడి కుష్బూ కొఠారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జయంతి ఉత్సవానికి జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, కుల సంఘాల నాయకులు, ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## ఎంపీ అంబిక లక్ష్మీనారాయణకు ఏపిటీఎఫ్ వినతి



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారంలో భాగంగా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన వారంలో సోమవారం అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణకు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలని ఏపిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ కోరారు. కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు గాయత్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వల్లి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, నాయకులు ఓబులేసు పర్వతయ్య రంగా నాయుడు నాగరాజు సురేష్, ఫక్రుద్దీన్, సుహేల్, సాదిక్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు షరతులు లేకుండా వాహనమిత్ర ఇవ్వాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్స్ , వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం నగరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ దసరా పండుగకు ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకంలో రూ. 15 వేలు ఇస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం ఏఐటియుసి గా స్వాగతిస్తున్నామన్నారు, అయితే షరతులు లేకుండా అమలు చేయాలన్నారు.ఎన్డీఏ కూటమి ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసి ఒక నెల పూర్తయింది, కానీ ఈ పథకం వలన ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు.కార్మికులకు ఇబ్బంది పెట్టే జిఓ నెం 21,31 లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు, ఆర్టీసీ లో ఖాళీగా ఉన్న పోస్టులు ఆటో కార్మికులతో భర్తీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, అనంతపురము ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కృష్ణానాయక్, నాయకులు నరసింహులు, ముత్యాలు, నారాయణ స్వామి, వెంకటేష్ నాయక్, నల్లప్ప, నాగరాజు,శివా ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కొడికొండ చెక్‌పోస్ట్‌లో ఆకస్మిక తనిఖీ

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న చిలమత్తూరు మండలం బెంగళూరు - హైదరాబాద్ జాతీయ రహదారి నందు గల కొడికొండ చెక్ పోస్ట్ ను సోమవారం ఉమ్మడి అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ పి.నాగ ముద్దయ్య ,ఎన్ఫోర్స్మెంట్ వింగ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ యం. శ్రీ రామ్ లు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం వాహనాలు తనిఖీ నిర్వహించి, సిబ్బందికి వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కర్ణాటక రాష్ట్ర అక్రమ మద్యం రవాణా అరికట్టాలని, సిబ్బంది చెక్ పోస్ట్ నందు విధులకు హాజరు ఉండి, సక్రమంగా విధుల నిర్వహించ వలెనని, మంచి ప్రతిభ కల్గిన వారికీ, కేసులు నమోదు చేసిన సిబ్బందికి రివార్డ్స్, ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగునని, రికార్డు లను పరిశీలించి, ఇన్స్పెక్షన్ నిర్వహించి, సిబ్బందికి తగు సూచనలు,



సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ తనిఖీల హిందూపురం ఎక్సైజ్ సీఐ ఎన్.లక్ష్మీ దుర్గయ్య, కొడికొండ చెక్ పోస్ట్ ఎస్.ఐ. విజయ్ కుమార్ , వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి స్మార్ట్‌కార్డులు అందిస్తాం : తహశీల్దార్

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంను తహశీల్దార్ శేషారెడ్డి ఆధ్వర్యంలో పంపిణి కార్యక్రమం నిర్వహించారు. శింగనమలలోని 31వ డీలర్ మసూద్ వలి ప్రభుత్వ చౌక దుకాణంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించాలని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డును పంపిణీ చేయడం సంతోషకరమని తెలియజేశారు.ఈ సందర్భంగా డీలర్ మసూద్ వలి మాట్లాడుతూ స్మార్ట్ కార్డుల పంపిణి కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శేషారెడ్డి,డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ ,సీఎస్ డీటీ చంద్రకళ, వీఆర్వో తాతయ్య,పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి,రాష్ట్ర



నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ యం.ఆదినారాయణ, ఆయకట్టు ఛైర్మెన్ బోయ సత్యనారాయణ, డీలర్లు శివ,సత్య, వెంకట నారాయణ, టిడిపి నాయకులు మారుతీ నాయుడు, మాసుల చంద్ర, సీ.వెంకటేష్ , శంకరా, గుర్రప్ప, నన్నసాబ్, కూటమి నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ గ్రీవెన్స్‌కు 16 వినతులు..




అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కు మొత్తం 16 అర్జీలు వచ్చినట్లు నగరపాలక సంస్థ ఎస్ఈ చంద్రశేఖర్ తెలిపారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన అర్జీలను నిశితంగా పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ

### డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన్నేషన్- వన్ రేషన్ పేరుట నూతనంగా విడుదలైన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన డిప్యూటీ తాసిల్దార్ సురేష్ కుమార్, ఆర్ఐ సాయి కృష్ణ వంశీ డీలర్లకు పంపిణీ చేపట్టారు.. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ 14323 నూతనంగా రేషన్ స్మార్ట్ కార్డులు వచ్చినట్లు ఆయన తెలిపారు.. ఇది మొదటి పేస్ లోనే రావడం జరిగిందని తెలిపారు.. ఈ నేపథ్యంలో మురడి డీలర్ చన్న వీర కు అధికారులు స్మార్ట్ రేషన్ కార్స్ ని పంపిణీ చేపట్టారు... కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



## గుమ్మగట్టలో 1520 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

గుమ్మగట్ట మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండలంలోని గుమ్మగట్ట గ్రామంలో రేషన్ షాప్ 2 లో సోమవారం తహసీల్దార్ రజక్ వలి డిప్యూటీ తాసిల్దార్ విజయలక్ష్మి, ఆర్ఐ రామాంజనేయులు మండల కన్వీనర్ గిరిమల్లప్ప,గ్రామ సర్పంచ్ కేకే విజయలక్ష్మి, విఆర్ఓ వీరేష్ వీరి ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2.30 గంటలకు 1520 స్మార్ట్ కార్డుల రూపంలో ఉన్న కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో 15 పంచాయతీలు 44 షాపులు ఉండగా మొత్తం 16,053 స్మార్ట్ కార్డులు ఉన్నాయి. మండలంలో గుమ్మగట్ట,తాళ్ళకెర, బి టి పి ప్రాజెక్ట్, వివిధ గ్రామాల్లో1520 కార్డులను ఈరోజు పంపిణీ చేయడం జరిగింది. అలాగే మిగిలిన కారుడ్లు త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గిరిమల్లప్ప సర్పంచ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేస్తున్న సంగతి తెలిసిందే రేషన్ సర్కురాలలో లకు మరింత సౌకర్యవంతంగా రేషన్ సరుకులు అందించేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వం పాత బియ్యం కార్డులు స్థానంలో ఈ స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేసిందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎల్లప్ప, సదాశివ స్టోర్ డీలర్లు తిప్పేస్వామి, హనుమంతప్ప, బి టి పి చిన్నకిష్టప్ప, యశోదర,పాల్గొన్నారు. ప్రజలు పాల్గొన్నారు. లబ్ధిదారులు సీఎం చంద్రబాబు నాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ లకు ధన్యవాదాలు తెలిపారు.





## రామకృష్ణ నాయక్ మృతిపై పలు ఆరోపణలు..!

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామంలో పేకాట ఆడుతున్నారనే నెపంతో రామకృష్ణ నాయక్‌ని పోలీసులు పట్టుకున్నారని పట్టుకోవడం తో పాటు ఓ కానిస్టేబుల్ దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.వీటికి బలం చేకూరుస్తూ పోలీసుల నిర్లక్ష్యం వలనే రామకృష్ణా నాయక్ మృతి చెందారని బంధువులు ఆరోపిస్తున్నారు.ఆరోపించడంతో పాటు ఏకంగా రామకృష్ణా నాయక్ మృతదేహంతో నిరసన తెలియజేశారు.వివరాల మేరకు తాండా గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు.ఆ దాడులలో రామకృష్ణా నాయక్ ని ఆదివారం పోలీసులు అనుమానించి మొబైల్ తీసుకుని మరుసటి రోజు స్టేషన్ కు రమ్మని ఆదేశించారు.అయితే స్టేషన్ కు వెళితే పోలీసులు కొడతారేమోననే భయంతో బిపి పెరిగి గుండెపోటు రావడంతో శింగనమల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం బంధువులు తరలించారు. అయితే రామకృష్ణా గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.పోలీసుల దురాగతం వల్లే రామకృష్ణ నాయక్ మృతి చెందారని మృతుడికి భార్య (బాలింత) ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామకృష్ణ నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని,50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, భార్యకు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

**శింగనమల సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ**

శింగనమల మండలం నాగలగుడ్డం తాండాలో పేకాట స్థావరంపై ఆదివారం సాయంత్రం దాడులు చేసి నలుగురిని పట్టుకున్న మాట వాస్తవమేనని, ఆదివారం చీకటి పడడంతో సోమవారం స్టేషన్ కు హాజరు కావాలని, నలుగురికి చెప్పి పోలీసులు వెనక్కి వచ్చారన్నారు. రామకృష్ణా నాయక్ గుండెపోటుతో మరణించినట్లు ప్రభుత్వ డాక్టర్లు నిర్ధారించారని తెలిపారు.రామకృష్ణా ను పోలీసులు బెదిరింపులకు గురి చేశారన్నది అవాస్తవని ఆయన తెలియజేశారు.

## అనారోగ్యంతో మెట్రో షూ మార్ట్ అధినేత హరినాథ్ రెడ్డి మృతి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో ప్రముఖ మెట్రో షూ మార్ట్ అధినేత హరినాథ్ రెడ్డి అనారోగ్యంతో బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి బెంగళూరులో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. అన్నమయ్య జిల్లా పీలేరు మండలం చెరుకు వారి పల్లి కి చెందిన హరినాథ్ రెడ్డి 30ఏళ్ల క్రితం హిందూపురం పట్టణానికి ఉపాధి కోసం వచ్చాడు. ఒక ప్రైవేట్ కంపెనీలో సేల్స్ మెన్ గా చేరాడు. ఆ రంగంలో అంచలంచలుగా ఎదిగి హిందూపురం పట్టణంలో ఒక ప్రముఖ షూ మార్ట్ ను హరినాథ్ రెడ్డి ప్రారంభించాడు. విద్యా, వ్యాపార, రాజకీయ, మీడియా ఇలా అన్ని రంగాల వర్గాలతో మంచి పేరు సంపాదించుకున్నాడు. హిందూపురం పట్టణంలోనే ఒక పెద్ద షూ మార్ట్ గా తీర్చిదిద్దాడు. అన్ని వర్గాల ప్రజలతో మంచి పరిచయాలు ఏర్పాటు చేసుకున్న హరినాథ్ రెడ్డి అకాల మరణంతో హిందూపురం ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఘనంగా జాతీయ ఇంజనీర్స్ డే

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్యాలయంలో భారతరత్న ఇంజనీరింగ్ పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజనీరింగ్ డే గా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇరిగేషన్ ఇంజనీరుగా సానిటరీ ఇంజనీర్ గా అనేక కార్యక్రమాలు చేపట్టి నిర్ణీత కాలం కంటే పనులను ముందుగా పూర్తి చేశారు. ఆయన గొప్ప మేధా శక్తితో నిస్వార్ధంగా సేవలందించి నేటికి సజీవంగా నిలిచిన విశ్వేశ్వరయ్య జీవితం నేటి ఇంజనీయర్లకు ఆదర్శమని తెలియజేశారు. నాగార్జునసాగర్ ప్రకాశం బ్యారేజ్ వంటి గొప్ప ప్రాజెక్టులు నిర్మించి రైతులకు ఎంతో ఆదర్శంగా నిలిచినాడు. అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, కేకే కట్ చేసి, ఒకరినొకరు సంతోషాన్ని పంచుకున్నారు. అలాగే మున్సిపల్ ఇంజనీర్లు అధికారులకు శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ దస్తగిరి, డిఈఈలు వాణి, లోకేష్, ఏఈలు జనార్ధన్, శంకర్, రాజేంద్ర, ఏసిపి చంద్రమ్మ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# వైద్యుల నిర్లక్ష్యంతో కార్మికుడి మృతి

- కనీస వైద్య సేవలను అందించడంలో నిర్లక్ష్యం చేశారంటూ బంధువుల ఆందోళన
- నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉద్రిక్తత





**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని జనరల్ మెడిసిన్ విభాగానికి సంబంధించిన ఎస్ ఐ సి యు లో చికిత్స పొందుతున్న రోగి మృతి చెందాడు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందినట్లుగా బంధువులు సోమవారం రాత్రి ఆందోళన చేపట్టారు. ఈ అంశానికి సంబంధించి వారి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గం రాయదుర్గం పట్టణానికి చెందిన రామాంజనేయులు అనే కార్మికుడు రెండు రోజుల క్రితం పనుల నిమిత్తం పైనుంచి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి మెరుగైన వైద్య సేవల కోసం తరలించారు. పరీక్షించిన వైద్యులు అత్యవసర వైద్య విభాగంలో చేర్చి వైద్య సేవలు అందించారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం మృతి చెందిన విషయాన్ని వైద్యులు దాచిపెట్టి గంటలు దాటిన తర్వాత మృతి చెందినట్లుగా చెప్పడంపై వారి బంధువులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం ముందస్తు సమాచారం అందించకుండా మృతి చెందిన వైద్యం అందించే తమను మోసం చేశారని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా సంబంధిత వైద్య సిబ్బంది కూడా కనీస వైద్యాన్ని అందించకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కాలం గడిపారే తప్ప వైద్యాన్ని దూరం చేశారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాంజనేయులు మృతికి వైద్యుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం అంటూ తీవ్రంగా మండిపడ్డారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలంటూ సంబంధిత వైద్యులు వైద్య సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వస్తే మృత్యు వెంటాడుతుందని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి న్యాయం చేసేంతవరకు మృతదేహాన్ని తీసుకెళ్లమని వారు బైఠాయించారు.

## మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరించండి

**- పంచాయతీ కార్యదర్శికి సిపిఐ నాయకులు విజ్ఞప్తి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీలోని వివిధ కాలనీలలో మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ నాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ అక్కంపల్లి పంచాయతీలోని ఎన్ ఆర్ కాలనీ, ధర్మ బిక్షం కాలనీ, అంబేద్కర్ కాలనీ, వైయస్సార్ కాలనీ, సదాశివన్ కాలనీలకు సరైన రోడ్లు, డ్రైనేజీలు లేక... విద్యుత్ దీపాలు వెలగకా చాలా అధ్వానంగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ఎన్ఆర్ కాలనీలో రోడ్లకు ఇరువైపులా ఉన్న వాళ్లు రోడ్లను ఆక్రమించుకోవడంతో వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారని, వర్షాలు వచ్చినప్పుడు వర్షపు నీళ్లన్నీ రోడ్లలో నిలబడిపోవడం,, డ్రైనేజీ వాటర్ వెళ్లకపోవడం మురుగునీరు కూడా చేరడం వలన దోమల బెడద ఎక్కువ కావడం తో తీవ్రంగా జ్వరాలు రావడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారన్నారు. వీధి దీపాలు కూడా చాలావరకు వెలగడం లేదన్నారు. సదాశివన్ కాలనీ ,వైయస్సార్ కాలనీ, అంబేద్కర్ కాలనీ రోడ్డు చాలా అద్వానంగా ఉండడం వల్ల రాకపోకలకు ప్రజలు తీవ్ర



ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలనీలలో సమస్యలు వెంటనే తీర్చాలని లేనిపక్షంలో పంచాయతీలోని ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున మండల కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల మండల కార్యదర్శి జి నరేష్, సహాయ కార్యదర్శి జి దుర్గాప్రసాద్ , నాయకులు శ్రీకాంత్, మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి జి శారద, నాయకులు కే నారాయణస్వామి, గోవిందు అక్కులన్న, గంగ నాయక్ జీవీ వెంకటేశులు కుళ్లాయప్ప ,హనుమంతు నాయక్, పవిత్ర షేక్ అమ్మ, లక్ష్మి అనసూయమ్మ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**- మున్సిపల్ చైర్మన్ జేసీ**

తాడిపత్రి, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి తన నివాసంలో సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక క్యూఆర్ కోడ్ తో వచ్చిన ఈ స్మార్ట్ కార్డు లబ్ధిదారులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో పాటు ప్రత్యేక సంక్షేమ పథకాల అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సోమశేఖర్, డి.టి మల్లేష్ ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కలియుగ దైవంను దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

శింగనమల,మేజర్ న్యూస్ : కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సహచర మహిళా ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దర్శించుకోవడం జరిగింది.అనంతరం తిరుపతిలో జరుగుతున్న జాతీయ మహిళా సాధికారత పార్లమెంటరీ మరియు శాసనసభ కమిటీల సమావేశాల భాగంగా చంద్రగిరి ఫోర్ట్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొనడం జరిగింది.





## వ్యాధి నిరోధక టీకాల "యు -విన్ పోర్టల్ అవగాహన పోస్టర్స్‌ను విడుదల

అనంతపురం, మేజర్ న్యూస్ : వ్యాధి నిరోధక టీకాల సులభ విధానం యు- విన్ పోర్టల్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఇందులో భాగంగానే ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోస్టర్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు ఈ పోస్టర్ లను జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఈ బి దేవి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు వేయడం సులభతరంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ పోర్టల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా గర్భిణిలు, చిన్న పిల్లలు ఏ వ్యాక్సిన్లను కూడా మిస్ కాకుండా చూసుకోవడం కోసం ఈ విధానం ఉపయోగ పడుతుందని తెలిపారు. కావున జిల్లా లోని వైద్య సిబ్బంది ఈ పోర్టల్ ను వ్యాక్సిన్ ను వేయవలసిన అవసరం వున్న వారికి అందరికి ఈ విధానాన్ని అందుబాటులో ఉండేలా ప్రజలందరికీ అవగాహనకల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్ , డియల్ ఏటిఓ డాక్టర్ అనుపమ జేమ్స్, డా విష్ణుమూర్తి , డెమో త్యాగరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సమీక్ష సమావేశం..



మడకశిర మేజర్స్ న్యూస్: మడకశిర పట్టణ పరిధిలోగల మల్లి నాయకన పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖదికారి డాక్టర్ ఫైరజ,డిప్యూటీ బిఎంహెచ్ఓ, డాక్టర్ మంజువాని, ఆధ్వర్యంలో వేద్యాధికారులకు సూపర్వైజర్లకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో సీజనల్ వ్యాధులు మరియు నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు గురించి వివరించడం జరిగినది వ్యాధులు వాటి వ్యాప్తి నియంత్రణ కు చేపట్టవలసిన చర్యల గురించి తెలియజేశారు. చిన్నపిల్లల వ్యాధి నిరోధక టీకాలు వంద శాతం అందించుట గురించి మరియు కాన్పులు ఆసుపత్రిలో జరిగేటట్టు చూడాలని అందరికీ ఆరోగ్య గుర్తింపు కార్డులు అందించుట, మరియు నీటి కలుషితం వలన వ్యాపించే వ్యాధులు, వాంతులు విరేచనాలపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. మరి కొన్ని రకాల వ్యాధుల గురించి అవగాహన కల్పించారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

### - పట్నం ఎస్సై జయరాం నాయక్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వాహనాలలో ప్రయా ణీకులను, సరుకులతో ప్రయాణాలు చేసే సమయంలో అప్రమత్త తో మెలగాలని, తప్పనిసరిగా, వాహనదారులు ట్రాఫి క్ నిబంధనలు పాటిం చాలని పట్నం ఎస్సై జయరాం నాయక్ సూచించారు. సోమ వారం మండల పరిధి లోని పట్నం పోలీస్ స్టేషన్ ఆవరణలో పలు వాహన దారుల తో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం, అధిక లోడు, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని, ప్రయాణ సమయంలో డ్రైవర్లు అప్రమత్తతో మెలగాలని, ట్రాఫిక్ నిబం ధనలు పాటించాలని, తప్పనిసరిగా వాహ నాలకు సంబంధించిన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని తెలిపారు. దూరప్రాంతాలకు వాహనాలు నడిపే సమయంలో అదనపు డ్రైవర్లు కలిగి ఉండాలని, తగు విశ్రాంతి తీసుకోవాలని తద్వారా ప్రమాదాలు నివారించడానికి అవకాశం కలుగు తుందన్నారు. ప్రతి డ్రైవరు ఒక కుటుం బాన్ని కలిగి ఉంటాడని ఆ విషయాన్ని గుర్తుంచుకొని విధులు నిర్వహిం చాలన్నారు. అతివేగం, అధిక లోడు తో ప్రయాణిం చిన, నిబంధనలు పాటించకపోయినా కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చ రించారు.



# మహిళలను ఇబ్బంది పెడుతున్న ఏపీఎంపై చర్యలు తీసుకోండి..

## - ఏఐబీడబ్ల్యూఏ అధ్యక్షులు మనవల ఆంజనేయులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దళిత మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్న ఏపీఎం ఖలీల్ పై చర్యలు తీసుకోవాలని అఖిలభారత బహుజనల సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మనవల ఆంజనేయులు ఆ గ్రామ మహిళలతో కలిసి సోమవారం కలెక్టరేట్లోని గ్రీవెన్స్‌లో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐబీడబ్ల్యూఏ అధ్యక్షులు మనవల ఆంజనేయులు మాట్లాడుతూ.. పెద్దవడుగూరు మండలం జి.వెంకటాంపల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ అయిన వివోబి బి.పద్మావతిపై వేధింపులకు గురి చేస్తూ.. ఆమె విధులకు ఆటంకం కలిగిస్తున్నారని, ఏదో ఒక జీవ చూపించి ఆమెను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. జి వెంకటంపల్లి గ్రామంలో ఆశాజ్యోతి గ్రామ సంఘం ఏ గ్రేడ్ లో ఉంది. 100శాతం హాజరు ఉన్న గ్రామ సంఘానికి ఏమి ఇవ్వలేదని, ఎస్సీ ఎస్టీలకు ఇచ్చే ఉన్నతి లోన్స్, స్త్రీ నిధి 31 ఎస్.హెచ్.జీ లకు లోన్లు ఇవ్వలేదన్నారు. పొదుపుల మీద అప్పు ఎవరికీ ఇవ్వలేదని, దొండ పాడు కెనరా బ్యాంకుకు జి.వెంకటాంపల్లి ఎస్.హెచ్.జీలు ఎవరు వచ్చిన అప్పులు ఇవ్వద్దండి అని మేనేజర్ కు ఏపిఎం చెప్పినట్లు తెలియజేశారు. ఏపీఎం ఏమి చెబితే అదే చేయాలని లేకపోతే వారిని ఇబ్బందులకు గురిచేసారని తెలిపారు. ఆదర్శ మండల సమైక్య పెద్దవడుగూరులో సిఐఎఫ్ అప్పు జి.వెంకటంపల్లి ఇవ్వలేదు. ఏటీఎం ఖలీల్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అఖిలభారత బహుజనుల సంక్షేమ సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత బహుజనల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎంసి నాగరాజు, గ్రామ ఐక్య సంఘం పెద్దక్క, మల్లేశ్వరి, నందిని, సుకన్య, సావిత్రి, రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో 17 నుండి పక్షోత్సవ కార్యక్రమాలు



హిందూపురం మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షురాలు 11 వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి అధ్యక్షతన సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవ కార్యక్రమం సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి , సంపర్క అభియాన్ కన్వీనర్ మేడికుర్తి హరి ,జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సేవా పక్షోత్సవ పట్టణ కన్వీనర్ రవితేజ రెడ్డి మాట్లాడు తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ పిలుపుమేరకు సెప్టెంబర్ 17 మన భారతమాత ముద్దుబిడ్డ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు ని పురస్కరించుకొని అక్టోబర్ 2 గాంధీ జయంతి , లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వరకు 15 రోజుల సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు ,అందులో 17 వ తేదీన మెగా రక్తదాన శిబిరం యువమోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. అన్ని వార్డులలో అన్ని బూతుల్లో స్వచ్ఛత కార్యక్రమం,సెప్టెంబర్ 25 వ తేదీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఏక్ పెడ్ మాకే నామ్ అని ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఒక చెట్టుని నాటి మహా వృక్షం అయ్యేంతవరకు సురక్షితంగా కాపాడుకోవాలని తెలియజేశారు ,మోదీ జీవితచం ఆధారంగా ఎగ్జిబిషన్, వ్యాసరచన ,చిత్రాలేఖన పోటీలు నిర్వహించాలని, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గౌడ్, సేవ పక్వాడ్ మండల కో కన్వీనర్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ అశోక్ కుమార్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి సునీల్,సాయి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు జయకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి రవి,ఉషా రెడ్డి, శంకరమ్మ, సీనియర్ నాయకులు అవులప్ప, లక్ష్మీనారాయణ, అర్జున్ నాయక్, వీవర్స్ సెల్ కన్వీనర్ నరేష్, ప్రవీణ్, గోవిందరాజులు, చంద్రాయుడు, టీఎన్ మణికంఠ, మంజు, రవి, దత్త, కార్తీక్, రవి, కీర్తన్, నరసింహ, వినయ్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురుగు కాలువ నిర్మాణం..

### - నిబంధనలు మేరకు నిర్మించడం లేదంటూ గ్రామస్తుల మండిపాటు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ప్రధాన రహదారి ఇరువైపులా నూతనంగా నిర్మిస్తున్న మురుగు కాలువ నిర్మాణంలో ప్రభుత్వ నిర్దేశిత నిబంధనలు పాటించకపోవడం తో పాటు ఒక్కోచోట ఒక్కో రీతిలో కొలతలు వేస్తూ నిర్మిస్తున్నారంటూ మండల కేంద్ర వాసులు మండిపడుతున్నారు. తద్వారా తాము పలు ఇబ్బందులకు గురవుతున్నట్లు పలువురు వాపోయారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రహదారి నుండి 5 మీటర్ల పరిధిలో కాలువ నిర్మాణ పనులు చేయాల్సి ఉండగా వాటిని పాటించడం లేదు. పనులకు సంబంధించిన కొలతల వివరాలు తెలపకుండా పనులు చేపడుతున్నారని, కాంట్రాక్టర్లను అడిగితే నిర్లక్ష్యం మాట్లాడడం జరుగుతుందని వాపోయారు. ఒకచోట మూడు మీటర్ల దూరంలో, మరొక చోట ఐదు మీటర్ల దూరంలో పనులు చేస్తున్నారని, తద్వారా కాలువ నేరుగా ఉండక ఒంపులు తిరిగి నిర్మాణం చేపడుతు న్నారన్నారు. కాలువ నిర్మాణంలో నాణ్యత లోపించిందని సరియైన క్యూరింగ్ చేయడం లేదన్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన అధికా రులు పర్యవేక్షించడం లేదన్నారు. ఇటువంటి ముందస్తు సమా చారం ఇవ్వకుండా కాల్వపను లకు అవసరమైన తవ్వకాలు చేపట్టడంతో పలు ఇబ్బందులకు గురి అవుతున్నామన్నారు. కాలువ నిర్మాణాన్ని ఒకే అన్నిచోట్ల నిర్మించేలా, నాణ్యత పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## సమస్యల పరిష్కారం కోసం ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసనల వెల్లువ..

### - అర్బన్ తహసిల్దార్‌కు వినతి పత్రం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. అందులో భాగంగా సోమవారం అర్బన్ తహసిల్దార్ కు ఏపీటీఎఫ్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఉపాధ్యాయుల న్యాయమైన, దీర్ఘ కాలిక అపరిష్కృత సమస్యల కోసం పోరుబాట పట్టిందన్నారు. అందులో దశలవారీగా ప్రాతినిధ్యాలు, నిరసనలు, ఆందోళనలు , సీఎం, సిఎస్ లకు మెయిల్ చేయడం ద్వారా సమస్యలను పరోక్షంగా, ప్రత్యక్షంగా పాలకులకు, అధికారులకు చేరవేయడానికి నిరసన వారం కార్యక్రమాన్ని చేపట్టామని ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన కోరికలను తీర్చాలని లేకపోతే ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమని సిరాజుద్దీన్ హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డి. గాయత్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, నాయకులు బాలముద్దన్న, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, శివారెడ్డి, ఎల్లప్ప, పర్వతయ్య, తిప్పేస్వామి, శ్రీనివాసులు, సయ్యద్, ఖలీమ్, హనుమంత, రామలింగ, పవన్ కుమార్, కలిముల్లా, నాగరాజు, రామ్మూర్తి, ఫక్రుద్దీన్, సుహేల్, బాబ్జాన్, సాధిక్ తదితరులు 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 1791 మంది ఆత్మ బంధువులకు పిండ ప్రదానం

అనంతపురం, మేజర్ న్యూస్ : లిప్రస్తుత పరిస్థితులలో మానవత్వం పూర్తిగా మాయమై పక్కవాన్ని కూడా, కలవడానికి బయపడుతున్న ఈ రోజులలో మానవత్వం ఇంకా మిగిలివుందని కరోన లాంటి వ్యాదులు మనుషులను చంపవచ్చునేమోకని సాయి ట్రస్ట్ సభ్యుల యొక్క మానవత్వవాన్ని చంపలేదని మరొకసారి నిరూపించారు. వివరాల్లోకి వెళ్ళితే సాయి ట్రస్ట్ ద్వార అంతిమ సంస్కారాలు నిర్వహించినటువంటి 1791 మంది ఆత్మ బందువులకు కి వారి వారి సంప్రదాయాలను అనుసరించి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పూడ్చడం, లేదా కాల్చడం సాంప్రదాయ పద్దతిలో నిర్వహించారు. అంతటితో ఆగ కుండ వారందరికీ ఉత్తమ గతులు కలగాలని అకాల మరణం చెందినా వారి ఆత్మలకు శాంతి కలగాలని మహాలయ పక్షాలలో ఈ దినం సోమవారం అష్టమి రోజున ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రము బోర్డర్ లోని కృష్ణ, తుంగబధ్ర నది సంగమ ప్రదేశం లో 1791 మందికి వారి వారి పేరులతో పిండ ప్రదానం చేయడం జరిగింది. అకాల మరణం పొందిన వీరందరికీ కైవల్యం ప్రసాదించాలని పిండ ప్రధానం , తిల తర్పణలు, గోదానం, భూదానం, సువర్ణ దానం, తదితర దానాలను గో తులా బార కార్యక్రమాలను సాంప్రదాయ పద్దతిలో సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ ఘనంగా నిర్వహించారు. సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మృతి చెందినా వారికి అంతిమ సంస్కారాలు నిర్వహించినటువాటి వారందరికీ పిండ ప్రదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కర్నూల్ కు చెందినా , శ్రీ కొండ సిద్దాంతి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా వారందరికీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్, సాయి ట్రస్ట్ సాయి సేవకులు డోన్ స్ఫూర్తి మధు రమణ, రఫిక్, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు నుంచి తొలగింపు

కదిరి టౌన్, మేజర్ న్యూస్: సిఐటియులో నాయకురాలుగా ఉంటూ యూనియన్ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ, సంఘం విచ్ఛిన్నానికి పాల్పడుతున్న మాబున్నిసా ను సిఐటియు నుండి తొలగించినట్లు నాయకులు జి.ఎల్. నరసింహులు, జగన్మోహన్ తెలిపారు. అనేకసంవత్సరాలుగా సీఐటీయూ లో పనిచేస్తూ యూని యన్ పద్ధతులకు భిన్నంగా వ్యవహ రిస్తున్న మాబున్నిసా ను సంఘం నుండి తొలగించాలని సోమవారం జరిగిన సిఐటియు పట్టణ కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానిం చిందన్నారు. ఇక నుండి మాబున్నిసా కు సిఐటియు కు ఎటువంటి సంబంధం లేదని వారు తెలిపారు.

## హరీష్ స్కూల్లో ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం

కదిరి, మేజర్ న్యూస్ :కదిరి రూరల్ పరిధి లోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో సోమవారం జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. తొలుత ప్రిన్సిపాల్ ఎం.ఎస్. కిరణ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ భాష జాతీయ భాష అయినప్పటికీ ప్రస్తు తం ప్రపంచ వ్యాప్తంగా హిందీ భాష వ్యాప్తి చెందుతోందని పేర్కొన్నారు. కావున ప్రతి విద్యార్థి హిందీ భాషపై పట్టు సాధించాలని సూచిం చారు. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేం దుకు హిందీ భాష ఆనాడు దోహద పడినందున 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351వ అధికరణం 8వ షెడ్యూల్లో హిందీని కేంద్ర ప్రభుత్వం అధికార భాషగా గుర్తిస్తూ పొందుప రిచినట్లు గుర్తుచేశారు. అప్పటి నుంచి ప్రతిఏటా 14న హిందీ భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు వివరించారు. కార్య క్రమంలో ఉపాధ్యా యులు బాదుల్లా, ప్రకాశం, ఆశ బేగం, రంగ నాయకమ్మ, అఫ్షపున్నీసా, సిబ్బం ది, విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించండి



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం కలెక్టర్ ఆఫీస్ నందు నిర్వహించిన ప్రజా వేదిక గ్రీవెన్స్ లో గవర్నమెంట్ హాస్పిటల్ , సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్మికుల సమస్యల పైన కలెక్టర్ జెసికి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏటీఎం నాగరాజు మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్పిటల్ %డ% సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ సీపర్స్ సెక్యూరిటీ గార్డ్ సమస్యల మీద అనేక దపాలుగా జిల్లా కలెక్టర్ గారికి సూపరిన్టెంట్ గారికి వినత పత్రాలు అందజేసిన నేటికీ సమస్యలు పరిష్కారం కాలేదని గత నెల 26వ తారీఖున చేపట్టిన సమ్మెను కూడా వైద్యం కోసం వస్తున్న నిరుపేదలైన ప్రజలను దృష్టిలో పెట్టుకొని అధికారులతో చర్చించి మా సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని ఈనెల 15 వ తారీకు వరకు అవకాశం ఇచ్చిన కూడా కార్మికుల సమస్యలు పట్టించకపోవడం చాలా దుర్మార్గమని కనీసం వారి వేతనం 11500 రూపాయలతో ఏ 1 ఏజెన్సీ వాళ్ళు సరిపెడుతున్నారని కార్మికులకు ఈపీఎఫ్ ఈఎస్ఐ కూడా అందించలేని పరిస్థితిలో ఈరోజు ఏజెన్సీలు నిర్లక్ష్యత కొనసాగిస్తున్నారని మహిళలు అనే భావన లేకుండా గవర్నమెంట్ హాస్పిటల్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ఎట్టి చాకిరి చేయిస్తూ మహిళను అనేక అనారోగ్య గురి చేస్తూ పని భారంతో చంపేస్తున్న ఉన్నత అధికారులు మౌనం ఎందుకు వహిస్తున్నారు అర్థం కావటం లేదు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని తక్షణమే వారికి సంబంధించిన ఈపీఎఫ్ ఈఎస్ఐ అమౌంటు నీ కార్మికుల అకౌంట్ లోకి జమ చేయాలని ఈపీఎఫ్ ఈఎస్ఐ లేని కార్మికులకు తక్షణమే అమలు చేయాలని కనీసం మహిళలని భావన లేకుండా వారికి డ్రెస్ కోడ్ కూడా ఇవ్వకుండా సంవత్సరాల తరబడి ఆ డబ్బులు కూడా దోచేస్తున్నారు అనుముట్లు సకాలంలో ఇవ్వకుండా బ్లౌజులు మాస్కులు బూట్లు కూడా ఇప్పటివరకు కార్మికుల నోచుకో పోవడం కార్మికులు చేసుకున్న దౌర్భాగ్యం అని ఎక్కడినుండో వస్తున్నా అనేక జబ్బులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న అలాంటి ప్రజల కోసం తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వారు విధులు నిర్వహిస్తున్న కూడా అధికారులు కార్మికుల సమస్యల పైన కాలయాపన ఎందుకు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ జెసి గారికి తెలియజేయడం జరిగినది ఇప్పటికైనా రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఇలాంటి దళారీలకి టెండర్ పద్ధతి ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు కనీస వేతనం 21,000/ వేతనం ఇవ్వాలని హాస్పిటల్లో సిబ్బంది సంఖ్య పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించే కి కార్మికులకు సహకరించాలని ఇప్పటికే కార్మికులు అనేక రోగాలతో ఇబ్బంది పడుతున్న కూడా ప్రజలే దేవుళ్ళు అంటూ విధులు నిర్వహిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని కార్మికులకు తగు న్యాయం చేయకపోతే రేపటి నుంచే దశలవరంలో పోరాటాలు చేపడతామని అప్పటికి పరిష్కారం కాకపోతే సమ్మెబాట పడతామని జిల్లా కలెక్టర్ జెసికి వినత పత్రం అందజేయడం జరిగినది , జిల్లా కలెక్టర్ జెసి సూపరిన్టెంట్ అయిన సుబ్రహ్మణ్యం పిలిపించి తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ఇప్పటికే రెండు దపాలుగా నేనే వినతి పత్రం తీసుకున్నానని ఉన్నత అధికారులను మందలించడం జరిగినది. రేపటి నుంచి సమస్యలు పరిష్కారం కాకపోతేద దసలు వారి ఆందోళన పోరాటాలు చేపడుతామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ పట్టణ అధ్యక్షులు నల్లమ్మ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధ్యక్ష కార్యదర్శులు రాములమ్మ, సరోజ, కోశాధికారి కాసింబి, జుబేదా ,రేఖ, ఉమామహేశ్వరి, పుష్ప, సరస్వతి తదితర కార్మికులు పాల్గొనడం జరిగినది.

## రెడ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మారాలి..

**- రెడ్డి కార్పొరేషన్ కు పాలక మండలి ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలి..**

**- ఏపీ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పాటిల్ రామకృష్ణారెడ్డి డిమాండ్**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పాటిల్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి కార్పొరేషన్ వెల్ఫేర్ కార్పొరేషన్ పాలకమండలి ని ఏర్పాటు చేసి రెండు వేల కోట్ల నిధులు విడుదల చేసి, రెడ్డి యువత స్వయం ఉపాధి పెంపొందించు కునేందుకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఆ తరువాత మీడియా వారితో ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఈరోజు నుంచి నాలుగు రోజులపాటు మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా అధికారులకు రెడ్డి కార్పొరేషన్ గురించి, రెడ్ల సమస్యల గురించి వినతి పత్రాలు అందజేసే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా సోమవారం జిల్లా అధికారులకు వినతి పత్రం ఇచ్చామని, ఈ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్నా మన్నారు. రెడ్ల పట్ల ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోంది. ఓసి లలో అన్ని కులాల కార్పొరేషన్లకు పాలకమండలి ఏర్పాటు చేసి కేవలం రెడ్డి కార్పొరేషన్ కు పాలకమడలి ఏర్పాటు చేయలేదు అంటే రెడ్ల కులంపై కూటమి ప్రభుత్వానికి ఎంత ద్వేషం ఉందో ప్రజలందరికీ తెలిసిపోతోంది. రాష్ట్రంలో అక్షరాల 60 లక్షల పై చిలుకు రెడ్లు ఉన్నారు, రాజకీయంగా, వ్యాపారపరంగా రెడ్లను బలహీన పరచాలని కొంత మంది చూస్తున్నారని, ఇది ఎప్పటికీ జరగదన్నారు. గ్రామలలో, పట్టణాలలో అన్ని వర్గాల వారి కష్ట, సుఖాలలో ఉండే రెడ్లకు అన్యాయం చేయాలని చూస్తే ప్రజలు కూడా హర్షించరు. కావున అధికారంలో ఉన్న వారు రెడ్ల పట్ల సానుకూ లంగా ఉండి, రెడ్లకు తోడుగా ఉండాలని అలా కాకుండా రెడ్ల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే భవిష్యత్తులో రాజకీయంగా ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫైర్ క్రిష్ణ రెడ్డి, సోమి రెడ్డి, చవ్వ హనుమంత రెడ్డి, అరవింద రెడ్డి, మధుసూదన్ రెడ్డి, హనుమంత రెడ్డి, అనిల్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, పరందామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 17 నుంచి ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరాలు

నల్లమాడ,మేజర్ న్యూస్ :ప్రజల ఆరోగ్య భద్రత ధ్యేయంగా ప్రభు త్వాలు పనిచేస్తాయని అందులో భాగంగానే స్వస్తినారి. ససస్త్ పరివార్ అభియాన్ కొత్త కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బందికి రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో డాక్టర్ దీప్తి, పద్మమణి ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగానే వారు మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరాలలో మహిళలకు, చిన్న పిల్లలకు, వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవలను కల్పించనున్నట్లు తెలిపారు. రక్తహీనత, దంత సమస్యలు, మధు మేహం, రక్తపోటు, గళ్ళ పరీక్ష లు, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిం చినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సభ్యులను చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఈ శిబిరాలలో కిషోర బాలికలు ఆరోగ్య పరీక్షలు పౌష్టికాహారం తదితర సమస్యల పట్ల అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రామాంజనేయులు, హెల్త్ ఎడ్యుకేటర్ రామచంద్ర సూప ర్వైజర్లు మహబూబ్ బాషా, పార్వతి, ఎం.ఎల్. హెచ్ పి లు. ఏఎన్ఎంలు. ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## జూదరుల స్థావరంపై సీఐ దాడులు

హిందూపురం మేజర్ న్యూస్ : రూరల్ మండలం తూము కుంట చెరువులో జూదం ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు రూరల్ అప్గ్రేడ్ సీఐ చంద్రా ఆంజనేయులు వారి సిబ్బంది తో కలిసి జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద నుండి రూ. 10,280/-నగదు, రెండు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని సోమవారం సాయంత్రం రూరల్ అప్గ్రేడ్ సీఐ ఆంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు.

## సేవ్ ఆర్డీటి పోలికేకకు న్యాయవాదుల మద్దతు




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సేవ్ ఆర్డీటి పేరుతో సోమవారం ఎస్సీ ఎస్టీ అఖిలపక్ష కమిటీ నాయకుల ఆధ్వర్యంలో వేలాదిమంది ఆర్డిటి అభిమానుల ఆధ్వర్యంలో చేపట్టిన పొలికేక కార్యక్రమానికి అనంత న్యాయవాదుల జేఏసీ నాయకులు సంపూర్ణ మద్దతును తెలియజేశారు. వారు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొని ఆర్డిటి కి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని... నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే దిగివచ్చి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోతే అనంతపురంలో ఉద్యమం తారస్థాయికి చేరుకుని... ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రహదారి పెండింగ్ పనులు చేయించండి



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం రెండవ రోడ్డు, మూడవ రోడ్డు మధ్యలో సగం వరకు రహదారివేసి మిగిలిన సగం రహదారిని అలాగే వదిలి వేయడంతో స్థానికులు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని కరణం సుబ్బారావు సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశాడు. కాంట్రాక్టర్ పెండింగ్ పనులు చేయకుండా అలాగే వదిలేయడంతో కంకర తేలి వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారని, తక్షణమే పెండింగ్ రహదారి పనులు చేయించాలని కోరారు.

## 67 సచివాలయంలో ఉద్యోగుల తీరు బాగోలేదు..

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని 67వ సచివాలయం ఉద్యోగ సిబ్బంది వ్యవహార శైలిపై స్థానికుడు వెంకట నారాయణ సోమవారం మున్సిపల్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్ఈ చంద్రశేఖర్ వెంటనే 67 వ సచివాలయ ఉద్యోగులకు ఫోన్ చేసి వ్యవహార శైలి మార్చుకొని, ప్రజలకు మెరుగైన సేవలు అందించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వాల్మీకి విగ్రహానికి అనువైన స్థలం కేటాయించండి..



కూడేరుమేజర్ న్యూస్: కూడేరు స్థానిక మండల కేంద్రం యందు, వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ఠ ఏర్పాటు కొరకు వాల్మీకి విగ్రహాన్ని జాతీయ రహదారి ప్రక్కన నిర్మించు ట కొరకు స్థలమును కేటాయించాలని స్థానిక మండల కేంద్రంలోని కూడేరు వాల్మీకి సంఘం నాయకులు సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తాసిల్దారు ఉదయ భాస్కర్ కు వినతిపత్రం అందజేశారు, బళ్లారి రోడ్డు జాతీయ రహదారి సింగంపల్లి రోడ్డు ఆర్డిటి హాస్పిటల్ ప్రక్కన అనవైన స్థలముగా విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు స్థలమును కేటాయించాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి మహర్షి సంఘం ప్రెసిడెంట్ బాటా వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ రామ్ దుర్గం కిష్టప్ప, స్థానిక ఎంపీటీసీ భర్త తోపుదుర్తి రామాంజనేయులు, అంకె ఎర్రి స్వామి, ఎడమల ఈశ్వరయ్య, ఊరు పసుల నరసింహులు, దాసరి శ్రీరాములు, కొత్తపల్లి బొమ్మయ్య, అరవకూరు మలోబులు, ప్రతాప్, హోటల్ రాము, మారెన్న గారి శంకర్, మునీశ్వర్, భార్గవ, వాల్మీకి సంఘం యువ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి..

### - తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన




తాడిపత్రి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం తాడిపత్రి తహసిల్దార్ కార్యాలయం ఎదుట తాడిపత్రి జోనల్ కార్యదర్శి డేనియల్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘురామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం గడిచినప్పటికీ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకపోవడం వల్లనే ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని తాలూకా కేంద్రాల్లో నిరసన చేపట్టడం జరిగింది. ఈనాడు మేము కొత్తగా ఏ ఒక్క డిమాండు ప్రభుత్వం ముందు ఉంచలేదు నేటి పాలకులు ఆనాడు ప్రచార సందర్భంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి మెరుగైనటువంటి పెన్షన్ విధానాన్ని తెస్తామని చెప్పారు కానీ నేటి వరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం పైన చర్చ కూడా లేదు శాసనసభ్యులు కావచ్చు పార్లమెంట్ సభ్యులు కావచ్చు వారికేమో 2 పెన్షన్లు ఉన్నటువంటి సందర్భం కూడా ఉంది మరి దాదాపు 35 సంవత్సరాల కాలం పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేసి వాటి ఫలాలను ప్రజలకు అందజేసినటువంటి ఉపాధ్యాయులకు ఉద్యోగస్తులకు పెన్షన్ లేకపోవడం చాలా దారుణం అలాగే మేము అధికారంలోకి వస్తే ఒక్కడిఏ కూడా పెండింగ్ లేకుండా కేంద్ర ప్రభుత్వం పెంచిన ప్రతిసారి మేము కూడా పెంచుతామని హామీ ఇచ్చి ఇంతవరకు నాలుగు డీఏలు పెండింగ్ లో పెట్టడం సరైనటువంటి విధానం కాదు అలాగే మేము అధికారంలోకి వస్తే ఉపాధ్యాయులకు ఉద్యోగస్తు కార్మిక పెన్షనర్లు అందరికీ రావాల్సిన 12వ పిఆర్సిని వెంటనే కమిషన్ నియమించి మధ్యంతర భృతి ప్రకటిస్తామని చెప్పి ఇంతవరకు కూడా నియమించకపోవడం చాలా శోచనీయం కాబట్టి ప్రభుత్వ ప్రభుత్వ పెద్దల్లారా ఒక్కసారి ఐదు కోట్ల జనాభాలో రాష్ట్రంలో ఉన్నటువంటి 12లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు కూడా ఒక భాగమని గుర్తించి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని బకాయిలు ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని 12వ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించి మధ్యంతర భృతి 30%ను వెంటనే ప్రకటించాలని చెప్పి రఘురాం రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించని యెడల కలిసి వచ్చే అన్ని సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి డేనియల్ మాట్లాడుతూ పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలని హెల్త్ ఇన్సూరెన్స్ ను 25 లక్షల రూపాయలకు పెంచాలని, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు 57 ప్రకారం 2003 డి స్సి వారికి పాత పెన్షన్ విధానం కొనసాగించాలి. పరీక్షల విధానములో అసిస్టెంట్ బుక్కు విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే పరీక్షలు నిర్వహించాలి. అలాగే తెలుగు మీడియం ఆంగ్ల మాధ్యమం రెండు సమాంతరంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం. రఘురాం రెడ్డి జిల్లా కార్యదర్శి డానియల్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయచంద్ర రామ్ కిషోర్ అంకాలు అంజన్ రామాంజనేయులు విష్ణు రవిశంకర్ భాస్కర్ రెడ్డి ఉపేంద్ర తారకమ్మ వరలక్ష్మి నాగవేణి మరియు ఏపీటీఎఫ్ కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

### - రూ.14,350 నగదు స్వాధీనం

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి రూరల్ పోలీసులు ఆరుగురు పేకాటరాయుళ్లను సోమవారం అరెస్టు చేశారు.పోలీసుల వివరాల మేరకు తాడిపత్రి మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామ పరిసరాల్లో బెటాలియన్ రోడ్డుకు పోవు మార్గం వద్ద పేకాట స్థావరంపై సిఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో భాగంగా ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.14,350 నగదు,52 పేక ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.